# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
11-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 359

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## ఎన్టీఆర్‌కు ఏమైంది?

- బయటకు రాకుండా ఉంటున్న జూనియర్
- సినీ ప్రముఖుల పెళ్లిళ్లకు కూడా దూరంగా తారక్
- బెంగళూరులో ఆస్పత్రి ప్రారంభోత్సవానికి హాజరు
- ముఖంలో కళ కోల్పోయిన స్థితిలో దర్శనం

జూనియర్ ఎన్టీఆర్ ఎక్కడున్నారు? ఏం చేస్తున్నారు? ఎక్కడికీ రావడంలేదు.. ఎవరికీ కనబడటం లేదు. ఇప్పుడు సినీ ప్రియులందరిలోనూ వ్యక్తమ వుతున్న సందేహాలివి. ఇందుకు కారణం.. కొన్నాళ్లుగా తారక్ తనలో తనే ఉండిపోతు న్నారు. జనాల్లోకి రావడమే మానేశారు. జనం గురించి పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా దేవర సినిమా విడుదలైన తర్వాత అభిమానులతో కనీసం కలవడంలేదు. వార్-2 సినిమా టైమ్ లో ఎన్టీఆర్ కోసం అభిమానులు తెగ మాట్లాడారు.

(క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో )

మిగతా 2లో





## అప్పుడు వైఎస్-కేవీపీ.. ఇప్పుడు రేవంత్- వేం నరేందర్ రెడ్డి!

### తెలుగు రాజకీయాల్లో సరికొత్త జంట

### ఒకరి కష్టాల్లో ఒకరు పాలుపంచుకుంటూ

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ:** రాజకీయాల్లో ఎదుగుదల వెనుక స్నేహాలు, బంధుత్వాలు పనిచేస్తాయి. అయితే బంధుత్వం కంటే మించి స్నేహం పనిచేస్తుంది. ఇది చాలా సందర్భాల్లో చూసాం కూడా. ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మధ్య స్నేహం ఈనాటిది కాదు. నరేంద్ర మోడీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా నేనున్నాను అంటూ భరోసా ఇచ్చారు అమిత్ షా. ఆ స్నేహం చిగురించి ఇప్పుడు ఈ స్థాయికి చేరుకుంది. దేశ రాజకీయాలను శాసించే స్థాయికి చేరింది. అయితే తాజాగా తెలంగాణ రాజకీయాల్లో సైతం ఇటువంటి స్నేహం హాట్ టాపిక్ అవుతోంది. రాజ్యసభ సభ్యుడిగా వేం నరేందర్ రెడ్డి ప్రమోట్ కావడంతో.. ఆయనకు సీఎం రేవంత్ రెడ్డి తో ఉన్న స్నేహం తెలంగాణతో పాటు జాతీయ రాజకీయాల్లో సైతం చర్చకు దారితీసింది. తెలుగు రాజకీయాల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి, కెవిపి రామచంద్ర రావు ద్వయంతో.. ఇప్పుడు రేవంత్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి జోడిని పోల్చడం ప్రారంభం అయింది.



## హైదరాబాద్ చేరుకున్న కొత్త గవర్నర్

### శివప్రతాప్ శుక్లాను స్వాగతించిన సిఎం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణకు కొత్తగా నియమితులైన నూతన గవర్నర్ శివ ప్రతాప్ శు క్లామంగళవారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ చేరుకున్నారు.

మిగతా 2లో

## రంగనాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

### ఆందోళన చేస్తున్న రైతుల అరెస్ట్ దుర్మార్గం

### మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో రంగనాయక్ సాగర్ కెనాల్ పనులు పూర్తి చేయాలంటూ



తెలంగాణలో మరో కొత్త వివాదం తెరపైకి వచ్చింది. మొన్నటిదాకా నీటి ప్రాజెక్టుల చుట్టూ తిరిగిన రాజకీయాలు ఇప్పుడు మూసీ సుందరీకరణ అంశంపైకి మళ్లాయి. కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్-బీజేపీ అన్నట్టుగా విమర్శలు, ప్రతివిమర్శలు సాగుతున్నాయి. మూసి సుందరీకరణ పేరుతో రూ.5 వేల కోట్లతో గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నారని, ఇందుకోసం పేద ఇళ్లన్నీ కూల్చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీలతోపాటు ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అయితే ప్రతిపక్షాలు చేసేవన్నీ అసత్య ఆరోపణలేనని, గాంధీ విగ్రహం కోసం ఖర్చు చేస్తున్నది అతి తక్కువ నిధులేనని అధికార కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.



## కూల్చివేతలతో పునరుజ్జీవమా?

- ఇందులో భాగంగానే 'గాంధీ సరోవర్' ఏర్పాటు
- మూసీ సమీపంలోని ఇళ్ల తొలగింపునకు చర్యలు
- భగ్గుమంటున్న ప్రతిపక్షాలు.. బాధితులకు మద్దతు
- పేదల ఇళ్లు కూల్చి విగ్రహం పెట్టడమేంటని ఆగ్రహం
- నగర పర్యావరణం కోసమేనంటున్న ప్రభుత్వం

### మూసీనది సుందరీకరణ ప్రాజెక్టుపై రగడ.. రూ.5 వేల కోట్లతో మూడు దశల్లో పనులు

(క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో )

హైదరాబాద్ అనగానే.. చార్మినార్, బిర్యానీతో పాటు మూసీ నది కూడా అందరికీ గుర్తొస్తుంది. అయితే, ప్రస్తుతం మురుగునీటితో నిండిపోయిన ఈ నదిని మళ్లీ స్వచ్ఛంగా మార్చేందుకు ప్రభుత్వం 'మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు'ను ప్రతిపాదించింది. ఈ భారీ ప్రాజెక్టు మొదటి దశ కోసమే సుమారు రూ. 5,812.4 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేశారు. నగర పర్యావరణ పరిస్థితులను మెరుగుపరచడానికి ఈ ప్రాజెక్టును దశలవారీగా అమలు చేయనున్నారు. మొదటి దశను ప్రధానంగా రెండు జోన్లుగా విభజించి పనులు చేపట్టబోతున్నారు. హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు ఉండే జోన్-1 కోసం రూ. 1,684 కోట్లు, ఉస్మాన్

మిగతా 2లో

## పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- త్వరలో ఎంజిఎం హాస్పిటల్ ప్రారంభం
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన
- యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు
- వరంగల్ నగరాభివృద్ధిపై జిల్లా ప్రజాప్రతినిధులు
- మంత్రి పొంగులేటి సుదీర్ఘ సమీక్ష



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగాపని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు సచివాలయంలోని తన

మిగతా 2లో




## బెంగాల్లో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

- ఇసి ఆదేవాల మేరకే ఉద్యోగులు పనిచేయాలి
- అర్హులైన ఏ ఒక్కరి పేరూ తొలగిం చలేదు
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్

## త్వరలోనే ఇరాన్ యుద్ధం ముగింపు

- పుతిన్‌తో గంటసేపు ఫోన్లో మాట్లాడిన ట్రంప్
- కీలక అంశాలపై చర్చించిన ట్రంప్, పుతిన్
- ఇరాన్ పూర్తిగా ఓడిపోయే వరకు కొనసాగుతోంది
- యుద్ధం ముగింపుపై ట్రంప్ విరుద్ధ ప్రకటన
- అమెరికా అన్నివిధాలా గెలించిందని వెల్లడి
- ఇరాన్ పెద్ద తప్పు చేసిందని ట్రంప్ వ్యాఖ్యలు

మిగతా 2లో

**వాషింగ్టన్, (క్రైమ్ మిర్రర్):** పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మాట్లాడారు. వారిద్దరూ దాదాపు గంటసేపు ఫోన్‌లో కీలక అంశాలపై చర్చించారు.



## తెలుగు వైభవం ఉట్టిపడేలా అమరావతి

- క్రీడలు, పర్యాటకానికి పెద్దపీట వేసేలా ప్రణాళికలు
- వివిధ సంస్థలకు భూ కేటాయింపులు
- సీఆర్‌డీఏ అథారిటీ 59వ సమావేశంలో చంద్రబాబు

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** తెలుగు వైభవం చాటేలా అమరావతి అభివృద్ధి జరగాలని సీఎం చంద్రబాబు అన్నారు.

మిగతా 2లో

## మూడేళ్లలో పంచాయితీలకు శాశ్వత భవనాలు

### హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరు

### వివిధ శాఖల అధికారులతో డిప్యూటి సిఎం భట్టి సమీక్ష

**హైదరాబాద్,మార్చి10 (క్రైమ్ మిర్రర్):** రాబోయే మూడేళ్లలో శాశ్వత భవనాలు లేని అన్ని గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. బడ్జెట్‌ను పురస్కరించుకుని







# అప్పుడు వైఎస్-కేవీపీ.. ఇప్పుడు రేవంత్- వేం నరేందర్ రెడ్డి!

(మొదటి పేజీ తరువాయి)

**నాలుగు దశాబ్దాల స్నేహం..:** వైయస్ రాజశేఖర్ రెడ్డి కి కెవిపి రామచంద్రరావు ను ఆత్మగా అభివర్ణిస్తారు. మెడికల్ కాలేజీలో పరిచయమైన వారి స్నేహం నాలుగు దశాబ్దాల పాటు నిర్విరామంగా కొనసాగింది. అంతలా ఆత్మబంధువుల్లా మారిపోయారు ఆ ఇద్దరు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం సొంత కుటుంబాన్ని ఎంత విషాదం మిగిల్చిందో.. అంతకంటే ఎక్కువగా కెవిపి రామచంద్ర రావుకు మిగిల్చింది. వైయస్ రాజశేఖర్ రెడ్డి కష్టంలోనూ,, సుఖంలోనూ, రాజకీయ ఇబ్బందుల్లోనూ, ఉన్నత పదవులు సాధించడంలోనూ పాలుపంచుకున్నారు కెవిపి. నిజంగా వారి మధ్య స్నేహం చాలా విలువైనది.

**తెర వెనుక వ్యూహం..:** 2003లో పాదయాత్ర చేశారు వైయస్ రాజశేఖర్ రెడ్డి. అప్పట్లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కనుమరుగవుతున్న వేల నేనున్నాను అంటూ ముందుకు వచ్చారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అంత ధైర్యం చేయడానికి ప్రధాన కారణం కేవీపీ రామచంద్రరావు. తెర వెనుక కెవిపి వ్యూహకర్త అయితే.. దానిని అమలు చేసింది మాత్రం ముమ్మాటికి వైయస్ రాజశేఖర్ రెడ్డి. ఆ మహానేత పాదయాత్ర తెర వెనుక వ్యూహమంతా కేవీపీ ది. ఎన్నికల మేనిఫెస్టో నుంచి టిక్కెట్లు ఇవ్వడం వరకు కెవిపి హవా చాటుకున్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత సలహాదారు పాత్రలోకి వచ్చిన కేవీపీని.. రాజ్యసభకు ప్రమోట్ చేసారు రాజశేఖర్ రెడ్డి. అలా 2020 వరకు రాజ్యసభ సభ్యుడిగానే ఉన్నారు కెవిపి.

**రేవంత్ ఎదుగుదల వెనుక..:** అయితే రాజశేఖర్ రెడ్డి - కెవిపి రామచంద్రరావు బంధాన్ని గుర్తు చేస్తున్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి- వేం నరేందర్ రెడ్డి. తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పటి నుంచి ఈ ఇద్దరు ఎంతో స్నేహితులు. కష్టంలోనూ, సుఖంలోనూ పాలుపంచుకున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత తన స్నేహితుడు వేం నరేందర్ రెడ్డిని తన సలహాదారుడిగా నియమించుకున్నారు. ఇప్పుడు ఏకంగా రాజ్యసభకు ప్రమోట్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో హేమాహేమీలైన సీనియర్ నాయకులు ఉన్నారు. కానీ వారందరినీ కాదని తన స్నేహితుడికి రాజ్యసభ ఇప్పించుకొని తన పట్టును కొనసాగించారు. సేమ్ టు సేమ్ రాజశేఖర్ రెడ్డి అన్నట్టు చేసి చూపించారు. మొత్తానికైతే అప్పుడు వైయస్, కేవీపీ.. ఇప్పుడు రేవంత్ రెడ్డి- వేం నరేందర్ రెడ్డి అన్న మాట.

# బెంగాల్లో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

**కోల్‌కతా,, (క్రైమ్ మిర్రర్):** ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఏ ఒక్క ఓటరును తొలగించేది లేదని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. పశ్చిమబెంగాల్‌లో స్వేచ్ఛగా, సజావుగా, ప్రశాంతంగా ఎన్నికలు జరపడానికే ఎన్నికల సంఘం మొదటి ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. ఎన్నికల పక్రియలో ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈసీ ఆదేశాల మేరకు పనిచేయాల్సి ఉంటుందని, ఎలాంటి లోటుపాట్లను సహించేది లేదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు, అధికారులతో వరుస సమావేశాల అనంతరం మీడియాతో సీఈసీ మంగళవారంనాడు మాట్లాడారు.పశ్చిమబెంగాల్‌లో 80,000 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, వీటిలో 61,000 బూత్‌లు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయని సీఈసీ చెప్పారు. ఓటింగ్ పక్రియలో పారదర్శకత, అవకతవకల నిరోధానికి అన్ని పోలింగ్ బూత్‌లలో వెబ్‌కాస్టింగ్ పక్రియ అమలు చేస్తామని తెలిపారు. రాజ్యాంగం ప్రకారమే ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించామని, పూర్తిగా పారదర్శకతంగా జరిగిందని తెలిపారు. ఢిల్లీ వెళ్లిన తర్వాత ఎన్నికల కమిషన్ సమీక్షా సమావేశం జరుపుతుందని చెప్పారు.

# తెలుగు వైభవం ఉట్టిపడేలా అమరావతి

సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టులపై దృష్టి సారించాలన్నారు. క్రీడలు, పర్యాటకానికి పెద్దపీట వేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో సీఆర్‌డీఏ అథారిటీ 59వ సమావేశం జరిగింది. భూ కేటాయింపులు సహా వివిధ ప్రతిపాదనలకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరపాలన్నారు. మరోవైపు సీబీఎస్ఈ కార్యాలయ నిర్మాణానికి 80 సెంట్ల భూమి కేటాయింపునకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. తుళ్లూరు ఎడ్యుకేషనల్ సొసైటీకి 3 ఎకరాలు, పంచాయతీరాజ్ విభాగంలోని ఏపీఎస్ఐఆర్‌డీకి 5 ఎకరాల భూ కేటాయింపునకు అనుమతిచ్చింది. సచివాలయం, హెచ్‌వోడీ టవర్ల పనులకు రూ.2,316 కోట్లకు పాలనా అనుమతులిచ్చింది. రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులు, జీవోఎంల నిర్ణయాలు, సచివాలయం, హెచ్‌ఓడీ భవనాల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది.

# పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

కార్యాలయంలో వరంగల్ జిల్లా అభివృద్ధిపై దేవాదాయ, అటవీ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్‌ను అభివృద్ధి పరచాలన్న కృత నిశ్చయంతో వరంగల్ నగర అభివృద్ధిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల అమలులో వేగం పెంచాలని ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తర్వాత అత్యంత ప్రాధాన్యత కలిగిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టిన వివిధ ప్రగతి పనులు వచ్చే జూన్ 2వ తేదీ కల్లా పూర్తి కావాలని, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించేందుకు నిర్విరామంగా పనిచేయాలని సూచించారు. భద్రకాళి ఆలయ అభివృద్ధి పనులు, భద్రకాళి చెరువు డీ సిల్టేషన్ అంశాలకు సంబంధించి ఆలయ మాడవీధులలో కృష్ణశిలతో నిర్మాణం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రకాళి చెరువు హెడ్ రెగ్యులేటర్ వద్ద ఇన్ ఫాల్ అవుట్ ఫాల్ విషయంలో భూ సేకరణను వేగవంతం చేయాలన్నారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా శంకుస్థాపన చేసి గాలికి వదిలేసిన వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులను పూర్తి చేశామని జూన్ నాటికి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు .

# త్వరలోనే ఇరాన్ యుద్ధం ముగింపు

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని త్వరగా ముగించేందుకు పుతిన్ కొన్ని ప్రతిపాదనలు చేసినట్లు క్రెమ్లిన్ వెల్లడించింది. వాషింగ్టన్ చొరవతో జరిగిన ఈ చర్చల్లో యుద్ధాన్ని దౌత్యమార్గాల ద్వారా పరిష్కరించుకోటంపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నట్లు తెలిపింది. ఉక్రెయిన్ యుద్ధం, వెనెజువెలా అంశాలు కూడా ఈ సందర్భంగా ప్రస్తావనకు వచ్చినట్లు క్రెమ్లిన్ తెలిపింది. ఈ చర్చలు యుద్ధ వాతావరణాన్ని తగ్గించేందుకు ఉపయోగపడతాయని భావిస్తున్నట్లు రష్యా తెలిపింది. మరోవైపు ఇరాన్‌పై యుద్ధం చాలా వరకు పూర్తైందని, గతంలో అంచనా వేసిన నాలుగైదు వారాల కన్నా ముందే ముగిసిపోతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. ఇరాన్‌కు ఇప్పుడు నేవీ, ఎయిర్‌ఫోర్స్, కమ్యూనికేషన్లు లేవని, వారి క్షిపణులు చెల్లాచెదురుగా పడుతున్నాయని తెలిపారు. ఆసియాకప్‌లో పాల్గొన్న ఇరాన్ మహిళా ఫుట్‌బాల్ జట్టును స్వదేశానికి పంపవద్దని ఆస్ట్రేలియాను కోరారు. వారికి అక్కడే ఆశ్రయం కల్పించాలని సూచించారు. లేకుంటే అమెరికా వారిని చేరదీస్తుందని ట్రంప్ అన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్‌గా మొజ్తబా ఖమేనీని ఎంపిక చేయడంపై ట్రంప్ విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో ఇరాన్ పెద్ద తప్పు చేసిందన్నారు. మొజ్తబా ఎంతకాలం పదవిలో కొనసాగుతారో తెలియదని, ఐతే ఆయన ఎంపిక సరైన నిర్ణయం కాదని తాను భావిస్తున్నట్లు ట్రంప్



తెలిపారు. తన మనసులో మొజ్తబా ఖమేనీకి బదులుగా మరొకరు ఉన్నారని వివరించారు. అణు కార్యక్రమాలు, క్షిపణి పరీక్షలు ఆపాలన్న అమెరికా డిమాండ్‌ను అంగీకరించకుంటే మొజ్తబాను లక్ష్యంగా చేసుకోవడానికి వెనుకాడబోమని ట్రంప్ తన సన్నిహితుల్తో అన్నట్లు అమెరికా మీడియా తెలిపింది. అటు ఇరాన్ చమురు క్షేత్రాలను ఆధీనంలోకి తీసుకోవడం గురించి ఇప్పుడే మాట్లాడితే తొందరపాటు అవుతుందన్నారు.మరోవైపు ఇంధన ధరలు నియంత్రించే క్రమంలో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. కొన్ని రకాల చమురు ఆంక్షలను తొలగించనున్నట్లు వెల్లడించారు. యుద్ధం నేపథ్యంలో ముడి చమురు ధరలు పెరగకుండా, నిరంతర సరఫరా కొనసాగడానికి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ట్రంప్ వివరించారు. 'మేము కొన్ని దేశాలపై ఆంక్షలు విధించాం. పరిస్థితి సాధారణ స్థితికి వస్తే మేము ఆ ఆంక్షలు తొలగిస్తాం' అని చెప్పారు. అయితే, దీనికి సంబంధించి పూర్తి వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. ఈ సందర్భంగా హర్మూజ్ జలసంధి మీదుగా వెళ్లే చమురు ట్యాంకర్లకు తమ నౌకాదళాలు, భాగస్వాములు కలిసి రక్షణ కల్పిస్తాయని ట్రంప్? పేర్కొన్నారు. సైనిక చర్య చేపడితే చమురు ధరలు పెరుగుతాయని తనకు ముందే తెలుసని, అయితే, ఇరాన్ అణు క్షిపణులు సమకూర్చుకోకూడదనే తాను ఈ చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఇక, చమురు సరఫరాను అడ్డుకునేందుకు ఇరాన్ ప్రయత్నిస్తే దానిపై భీకర దాడి చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. 'ఇరాన్ ప్రభుత్వం ప్రపంచాన్ని ఇబ్బందిపెట్టేందుకు చమురు రవాణాను అడ్డుకోవడానికి ప్రయత్నించడాన్ని నేను అస్సలు సహించను. ఒకవేళ వారు అలా చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవు' అని ట్రంప్ వెల్లడించారు. మరోవైపు ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధం ముగింపు విషయంపై ట్రంప్ విరుద్ధ ప్రకటనలు చేశారు. యుద్ధం చివరిదశకు చేరుకుందని, అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా చేపట్టిన ఈ సైనిక చర్య చాలావరకు పూర్తయ్యిందని చెప్పారు. కానీ, కొన్ని గంటల తర్వాత జరిగిన మరో కార్యక్రమంలో ఇదే విషయంపై ట్రంప్ మరోరకంగా స్పందించారు. ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా అన్నివిధాలా గెలించిందని, కానీ ఇంకా తగినంత గెలవలేదని చెప్పుకొచ్చారు. ఇరాన్ పూర్తిగా ఓడిపోయే వరకు యుద్ధం కొనసాగుతోందని స్పష్టం చేశారు.

# కూల్చివేతలతో పునరుజ్జీవమా?

(మొదటి పేజీ తరువాయి)

సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు ఉండే జోన్-2 కోసం రూ.1,992 కోట్లు ఖర్చు చేయనున్నారు. వీటికి అదనంగా పన్నులు, ఇతర చట్టబద్ధమైన నిబంధనల కోసం మరో రూ.1,596 కోట్లు అవసరమవుతాయని ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్టులో అత్యంత ఆకర్షణీయమైన భాగం 'గాంధీ సరోవర్'. ఇక్కడ పర్యాటకులను ఆకట్టుకునేలా భారీ ఎత్తున నిర్మాణాలు చేపట్టబోతున్నారు. మహాత్మా గాంధీ భారీ విగ్రహం కోసం రూ. 73.8 కోట్లు, ఆ విగ్రహం పీఠం కోసం రూ. 22.6 కోట్లు ఖర్చు చేయనున్నారు. అక్కడే ఒక అత్యాధునిక మ్యూజియం, విగ్రహ సముదాయ భవనాన్ని రూ. 220 కోట్లతో నిర్మించనున్నారు. వీటికి సంబంధించిన ఎలక్ట్రికల్, మెకానికల్ పనుల కోసం మరో రూ. 79 కోట్లు కేటాయించారు.

**పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ కోసమే..**

కేవలం అందం కోసమే కాదు.. మూసీ నది పర్యావరణ వ్యవస్థను పూర్తిగా పునరుద్ధరించడమే ఈ చొరవ వెనుక అసలు ఉద్దేశమని ప్రభుత్వం అంటోంది. ఇందులో భాగంగా నదిలోకి మురుగు నీరు చేరకుండా మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణం చేపడతారు. వరద నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు, నది ఒడ్డున ప్రజల కోసం బహిరంగ ప్రదేశాలు, సైక్లింగ్ ట్రాక్‌లను అభివృద్ధి చేస్తారు. అలాగే నది వెంబడి వంతెనలు, రిటైనింగ్ గోడలు, ట్రంక్ మురుగునీటి లైన్ల నిర్మాణం కూడా ఈ ప్రాజెక్టులో భాగంగా ఉండబోతోంది. మూసీ నది మళ్లీ స్వచ్ఛంగా మారి, గాంధీ సరోవర్ వంటి అద్భుతమైన కట్టడాలతో నగరం కొత్త శోభను సంతరించుకుంటుందని ప్రభుత్వం చెబుతోంది. అయితే ప్రతిపాదిత ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అమల్లోకి వస్తే, హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరాల సరసన నిలవడం ఖాయం. కానీ, పేద ప్రజల ఇళ్ల విషయంలోనే అసలు చిక్కంతా వస్తోంది. ఎన్నో ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వ అనుమతులతో ఇళ్లు, అపార్టుమెంట్లు నిర్మించుకొని నివాసముంటున్న ప్రజలను ఉన్నపళంగా ఖాళీ చేయాలని ప్రభుత్వం చెబుతోంది. ఆ ఇళ్లన్నీ మూసీ బఫర్ జోన్లో ఉన్నాయంటూ అక్కడి నుంచి వెళ్లిపోవాలని అంటోంది. వెళ్లినవారికి నష్టపరిహారం చెల్లిస్తామని, అవసరమైతే తామే ఇళ్లు నిర్మించి ఇస్తామని చెబుతోంది. కానీ, గతంలో లేని బఫర్ జోన్ ఇప్పుడెక్కడి నుంచి వచ్చిందని బాధితులు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పేరుతో తమ ఇళ్లను లాక్కోవడమేంటని వాపోతున్నారు.

**రంగంలోకి ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు..**

పేదల ఇళ్ల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రతిపక్ష పార్టీలతోపాటు ప్రజా సంఘాలు తీవ్రంగా తప్పుబడుతున్నాయి. బాధితులకు అండగా ధర్నాలకు, న్యాయపోరాటాలకు సిద్ధమవుతున్నాయి. మూసీ సుందరీకరణ పేరుతో రేవంత్ రెడ్డి సర్కారు అతిపెద్ద కుంభకోణానికి తెరలేపిందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు 'మూటలు' పంపించేందుకే ఈ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని అంటోంది. పేదల ఇళ్ల కూల్చివేత ఒకవేళ.. కాంగ్రెస్ అధిష్ఠానానికి తెలియకుండా జరుగుతున్నట్లయితే వెంటనే జోక్యం చేసుకొని అడ్డుకోవాలంటూ రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ పార్టీ లేఖ సైతం రాసింది. కానీ, అటువైపు నుంచి మాత్రం ఎటువంటి స్పందన రాలేదు. మరోవైపు రేవంత్ సర్కారు మాత్రం కూల్చివేతల విషయంలో వెనక్కి తగ్గేదే లేదని తెగేసి చెబుతోంది. మరి ఈ వ్యవహారం ఎంత దూరం వెళుతుందో చూడాల్సి ఉంది.

# ఎన్టీఆర్‌కు ఏమైంది?

(మొదటి పేజీ తరువాయి)

కనీసం ఒక్కసారైనా మమ్మల్ని పట్టించుకోండంటూ అభిమానులు అదే పనిగా కోరారు. కానీ, ఇదుగో వస్తా .. అదుగో వస్తా అంటూనే ఉన్నాడు తప్ప వారిని కలవడం మాత్రం చేయడం లేదు. దీంతో అసలు ఎన్టీఆర్ కు ఏమైంది? ఎందుకు ఇలా చేస్తున్నారు? అంటూ ఫ్యాన్స్ అంతా తెగ వర్రీ అవుతున్నారు. అభిమానుల్ని కలవడంలోనే కాదు.. తన నట కులానికి చెందిన వారిని కూడా కలవకుండా దూరంగా ఉంటున్నారు. ఇటీవల వివాహం చేసుకున్న సినీ ప్రముఖులను కూడా కలవలేదు. విజయ్ దేవరకొండ-రష్మిక పెళ్లి రిసెప్షన్ కు గానీ, అల్లు శిరీష్ ప్రీ వెడ్డింగ్ రిసెప్షన్ కుగానీ, ఆ తరువాత రిసెప్షన్ కుగానీ తారక్ హాజరు కాలేదు. కనీసం తన కుటుంబంలో ఎవరినో ఒకరినైనా పంపించలేదు. పోనీ సినిమాలతో బిజీగా ఉన్నారా.. అదే పనిలో విదేశాల్లో ఉండిపోయారా అంటే.. అదీ లేదు. హైదరాబాద్ లోనే ఉన్నారు. మహా అయితే రామోజీ ఫిల్మ్ సిటీలో షూటింగ్ చేస్తున్నారు. అల్లు శిరీష్ అన్నయ్య అయిన అల్లు అర్జున్ తో ఎన్టీఆర్ కు మంచి బాండింగ్ ఉంది. బావా.. బావా అని పిలుస్తారు. అయినా.. అల్లు వారి ఇంట్లో జరిగిన పెళ్లికి కూడా రాకపోవడంతో అసలు ఏం జరుగుతోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**అవతారం మారిపోయి..:** నిజానికి జూనియర్ ఎన్టీఆర్.. గతంలో ఉన్నట్లుగా లేరు. శారీరకంగా చాలా నీరసంగా కనిపిస్తున్నారు. ఆ మధ్య షూటింగ్ లో చిన్నపాటి ప్రమాదం జరిగి స్వల్ప గాయాలయ్యాయి. ఆ తరువాత తన బావమరిది నటించిన సినిమా ఫంక్షన్ కు, కాంతార-2 సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్ కు తారక్ హాజరయ్యారు. అప్పటికే ఆయన చాలా చిక్కిపోయి కనిపించారు. అనంతరం ఒక వాణిజ్య ప్రకటనలో గుబురు గడ్డంతో కనిపించిన ఎన్టీఆర్.. బక్కచిక్కిపోయి చూసినవారే ఆందోళన చెందేలా చేశారు. ఆయనను చూసి ఫ్యాన్సంతా తీవ్ర ఆందోళన చెందారు. మళ్లీ ఈ నెల 9వ తేదీన బెంగళూరులో ఓ ఆస్పత్రి ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. గతంలో కన్నా ఈసారి కాస్త మెరుగ్గా కనిపించినా.. ఎన్టీఆర్ ముఖంలో మాత్రం కళ లేకుండా పోయింది. అయితే ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న చిత్రం కోసం డైటింగ్ చేస్తూ కావాలనే ఇలా మారిపోయారని తారక్ సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. కానీ, ఎంత సినిమా కోసమైనా ఇంత నీరసంగా మారిపోవాలా? అని అభిమానులు ప్రశ్నిస్తున్నారు. నిజానికి ఈ బక్కచిక్కిన అవతారంతో జనాలకు కనిపించడం ఇష్టంలేకనే ఆయన బయటకు రావడంలేదా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

నిరసనకు దిగిన రైతులను అరెస్ట్ చేయడాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ ఖండించారు. సమస్యలపై ఆందోళన చేస్తే అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. ఇదేనా ప్రజాప్రభుత్వం తీరు అంటూ విమర్శలు గుప్పించారు. మంగళవారం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రైతులు నిరసన చేస్తే వారిని అరెస్ట్ చేస్తారా అంటూ మండిపడ్డారు. రంగనాయక్ సాగర్ నుంచి పెద్దలింగాపూర్, తంగళ్లపల్లి మండలానికి నీళ్లిచ్చే కాలువ పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని కేంద్రమంత్రి ప్రశ్నించారు. రూ.3 కోట్ల నిధులు విడుదలయ్యాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి ఏడాది దాటినా పనులు ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. కాలువ పనులు పూర్తి చేసి ఉంటే 9,500 ఎకరాలకు సాగునీరు అందేదని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నన్నాళ్లు రంగనాయక్ సాగర్ ద్వారా సిరిసిల్ల జిల్లాకు నీరివ్వని కేటీఆర్ రైతు ద్రోహి అని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల వైఫల్యాల వల్ల రైతులు వరుసగా పంటలు నష్టపోతున్నారని కేంద్రమంత్రి అన్నారు. తక్షణమే పనులు ప్రారంభించకపోతే ఆయా ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. న్యాయం చేయాలని అడిగిన రైతులను అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. రైతులకు సంఘీభావం తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గోపీ సహా పార్టీ నాయకులను స్టేషన్‌కు తరలించడం అక్రమమని కేంద్రమంత్రి తీవ్రంగా మండిపడ్డారు. రైతులపై కేసులు నమోదు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తక్షణమే రైతులను, బీజేపీ నేతలను బేషరతుగా విడుదల చేయాలన్నారు. రంగనాయక్ సాగర్ 11వ ప్యాకేజీ నుంచి ఎల్ఎం 4, ఎల్ఎం 6 ద్వారా కాలువ పనులను పూర్తి చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

# హైదరాబాద్ చేరుకున్న కొత్త గవర్నర్

ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సిఎం రేవంత్ తదితరులున గవర్నర్‌కు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు గవర్నర్‌కు స్వాగతం పలికి వారిలో ఉన్నారు. అనంతరం గవర్నర్ నేరుగా లోక్‌భవన్ చేరుకున్నారు.

# మూడేళ్లలో పంచాయితీలకు శాశ్వత భవనాలు

మంగళవారం వివిధ శాఖల అధికారులు, మంత్రులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై, హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరుపై సమీక్షించారు. 'తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అదే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఉపాధి కల్పించే కోర్సులు ప్రవేశపెట్టాలి. గ్లోబల్ సమ్మిట్‌లో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలతో ఏటీసీ కోర్సులు ప్రారంభిస్తాము. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ ట్రైబల్ ఏజెన్సీల ద్వారానే జరగాలని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఐటీడీఏల సహకారంతో గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి. తెలంగాణ పర్యాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలి. కవ్వాల్, శ్రీశైలం టైగర్ జోన్ల అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. ప్రభుత్వం ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధిపై చర్యలు తీసుకుంటుంది.డ్రగ్స్ మహమ్మారి నివారణకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. డ్రగ్స్ దుష్ప్రభావాలపై కళారూపాల ద్వారా యువతకు అవగాహన కల్పించాలి' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇదిలావుంటే రాష్ట్రంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# బదిలీపై వెళ్తున్న ఏఓ శ్రీనివాస్‌కు ఘన వీడ్కోలు



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ, మల్కాజ్గిరి కమిషనరేట్‌కు బదిలీపై వెళ్తున్న, శ్రీనివాస్ కు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హాజరై శ్రీనివాస్ ను, సత్కరించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పీ పవార్ మాట్లాడుతూ, జిల్లా పోలీస్ కార్యాలయంలో పనిచేసిన కాలంలో శ్రీనివాస్, తమ విధులను ఎంతో నిబద్ధతతో, బాధ్యతాయుతంగా నిర్వహించారని తెలిపారు. కార్యాలయ పరిపాలనలో సమర్థవంతమైన సేవలు అందిస్తూ, సహచరులతో సత్సంబంధాలు కొనసాగించారని, తన అనుభవంతో పోలీస్ శాఖ పనితీరుకు మంచి సహకారం అందించారని కొనియాడారు. మల్కాజ్గిరి కమిషనరేట్‌లో కూడా ఇదే విధంగా ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఏవో శ్రీనివాస్ మాట్లాడుతూ, నల్గొండ జిల్లాలో పనిచేసిన కాలం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. జిల్లా ఎస్పీతో పాటు సహచర అధికారులు, సిబ్బంది అందించిన సహకారం, వల్లే తన విధులను సక్రమంగా నిర్వహించగలిగానని అన్నారు. ఇక్కడ పనిచేసిన అనుభవాన్ని ఎప్పటికీ మరిచిపోలేనని చెప్పారు. ఈ సందర్భంగా ఎస్పీ పవార్, శ్రీనివాస్ ను శాలువాతో సన్మానించి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, జిల్లా పోలీస్ కార్యాలయానికి చెందిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొలువు కాంక్ష ..కలల వేటలో యువత ఆత్మఘోష !

**ప్రభుత్వ ఉద్యోగాల నిరీక్షణలో కరిగిపోతున్న యవ్వనం, జీవితంలో సెటిల్ అవ్వాలనే భ్రమలో కూలిపోతున్న కలలు..**

**హైదరాబాద్, మార్చి10(క్రైమ్ మిర్రర్):** ఆధునిక భారత సమాజంలో ఒక విచిత్రమైన, ఆందోళనకరమైన దృశ్యం కనిపిస్తోంది. దేశానికి భవిష్యత్తుగా, నవశక ఆవిష్కర్తలుగా నిలవాల్సిన లక్షలాది మంది యువత.. ఒక చిన్న 'కొలువు' కోసం తమ జీవితంలోని అమూల్యమైన కాలాన్ని త్యాగం చేస్తున్నారు. "ప్రభుత్వ ఉద్యోగం దొరికితేనే జీవితం సెటిల్ అయింది" అనే ఒక సామాజిక భ్రమ నేటి యువత మేధస్సును సంకెళ్లలో బంధించింది. అనంతమైన సామర్థ్యాలు, అపారమైన కలలు ఉన్నప్పటికీ,ఒక నోటిఫికేషన్ కోసం ఏళ్ల తరబడి కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తూ, కోచింగ్ సెంటర్ల ఇరుకు గదుల్లో మేధస్సును మొద్దుబార్చుకుంటున్న తీరు సమాజం ఆలోచించాల్సిన తీవ్రమైన అంశంగా మారింది.



**శాశ్వతం అనే భ్రమ.. ఎదుగుదలకు ఆటంకం !**

ప్రభుత్వ ఉద్యోగం అంటే అది ఒక శాశ్వత భద్రత అని, ఒకసారి కుర్చీలో కూర్చుంటే ఇక జీవితాంతం సుఖమేనని భావించడం, నేటి సమాజంలో బలమైన రుగ్మతగా మారింది. కానీ మారుతున్న కాలంలో ఏదీ శాశ్వతం కాదు. సాంకేతిక విప్లవం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , డిజిటల్ ఎకానమీ వంటివి ప్రపంచ ముఖచిత్రాన్ని వేగంగా మార్చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేవలం ఒక 'పర్మినెంట్' పోస్టును పట్టుకుని కూర్చోవడమే పరమార్థం అనుకోవడం ప్రగతిని అడ్డుకోవడమే. నిజమైన సెటిల్‌మెంట్ అంటే ఒకే చోట నిశ్చలంగా ఉండిపోవడం కాదు, నిరంతరం మారుతున్న కాలంతో పోటీ పడి ఎదగగల సామర్థ్యాన్ని సంపాదించడం.

**సామాజిక ఒత్తిడి: యువతపై మానసిక దాడి!**

నేటి యువత ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య నిరుద్యోగం మాత్రమే కాదు, అంతకు మించిన సామాజిక ఒత్తిడి. తల్లిదండ్రుల అతి ఆశలు, బంధువుల వెటకారపు మాటలు, సమాజపు పోలికలు, అన్నిటికీ మించి పెళ్లి మార్కెట్‌లో ప్రభుత్వ ఉద్యోగానికి కడుతున్న వెల, ఇవన్నీ యువతతో తీవ్రమైన మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి. నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తూ, వయసు పైబడుతున్నా ఆర్థికంగా కుటుంబంపై ఆధారపడుతూ, ఆత్మగౌరవాన్ని కోల్పోతున్న యువత ఆత్మఘోష వర్ణనాతీతం. ఒక్క పరీక్ష ఫలితం మనిషి విలువను నిర్ణయిస్తుందని భావించడం మన సమాజపు మూర్ఖపు పోకడలకు అద్దం పడుతుంది..

**అవకాశాల అనంత విశ్వం.. మనమేమో ఇరుకు దారిలో !**

ప్రపంచం ఇప్పుడు ఒక 'గ్లోబల్ విలేజ్'. ఇంటర్నెట్, స్టార్టప్ సంస్కృతి ద్వారా అవకాశాలు ఇప్పుడు కేవలం ప్రభుత్వ కార్యాలయాల గోడల మధ్యే లేవు. , టెక్నాలజీ,ఇన్నోవేషన్, ఫ్రీలాన్సింగ్ వంటి అనేక రంగాల్లో అపారమైన అవకాశాలు ఆహ్వానిస్తున్నాయి. కానీ, మన యువత మాత్రం ఒకే ఒక్క నోటిఫికేషన్ చుట్టూ గిరికీలు కొడుతూ తమలోని సృజనాత్మకతను వృథా చేసుకుంటోంది. వేలాది మంది పీహెచ్‌డీలు సైతం చిన్న క్లర్క్ ఉద్యోగాల కోసం క్యూ కడుతున్నారంటే అది మన విద్యా వ్యవస్థలోని లోపాలను బట్టబయలు చేస్తోంది. నైపుణ్యం లేని పట్టా కేవలం ఒక కాగితం మాత్రమేనని గుర్తించలేకపోతున్నారు.

**విద్య - పరీక్షల మధ్య పెరుగుతున్న అగాధం**

విద్య అంటే కేవలం ఉద్యోగం కోసం చదివే సిలబస్ కాదు.. అది వ్యక్తిత్వ వికాసానికి, విజ్ఞాన సముపార్జనకు మార్గం. కానీ నేటి విద్యా వ్యవస్థ జ్ఞానాన్ని కాదు, కేవలం పరీక్షల్ని మాత్రమే ప్రోత్సహిస్తోంది. పరీక్షలో నెగ్గిన వారే మేధావులని, విఫలమైన వారు పనికిరానివారని ముద్ర వేయడం ప్రమాదకరమైన ధోరణి. ప్రపంచ ప్రసిద్ధ విజేతలు ఎవరూ ప్రభుత్వ పరీక్షల వైపు చూడలేదు. వారి నైపుణ్యమే వారిని ప్రపంచం మెచ్చే స్థాయికి తీసుకెళ్లింది. నైపుణ్యం ఉన్నవారికి ఈ విశాల ప్రపంచమే ఒక పెద్ద కార్యాలయం.

**కొలువుల భ్రమలో కలలను చంపుకోవద్దు!**

జీవితం అంటే నిరంతర అభ్యాసం. ఒక ఉద్యోగం కోసం సంవత్సరాల తరబడి నిరీక్షిస్తూ, యవ్వనాన్ని వృథా చేసుకోవడం వివేకం అనిపించుకోదు. 'సెటిల్' అవ్వాలనే బలహీనమైన భ్రమ, యువతను ఒకే మూసలో బంధిస్తోంది.

**గుర్తుంచుకోండి..**

**సామర్థ్యమే ఆధారం :** సర్కారు కొలువు రాకపోతే జీవితం ఆగిపోయినట్లు కాదు. మీ నైపుణ్యానికి పదును పెడితే, అవకాశాలే మీ కోసం వస్తాయి.

**ప్రత్యామ్నాయాల అన్వేషణ :** మూస పద్ధతులకు స్వస్తి చెప్పండి. నూతన రంగాలను అన్వేషించండి.

**నిరంతర వికాసం :** జ్ఞాన సముపార్జన ఆగిపోతే, మనిషి స్తంభించిపోతాడు. జీవితం ఒక విశాల సాగరం. అందులో ఒక చిన్న ద్వీపం కోసం వెతికి కాలం గడపడం కంటే, సాహసంతో ప్రయాణించడం గొప్పది. 'సెటిల్మెంట్' అనే సంకెళ్లు తెంచుకోండి.. మీ గమ్యాన్ని మీరే నిర్దేశించుకోండి.



## తిమ్మాపురంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ కోస్న లక్ష్మికిష్టయ్య యాదవ్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన పది లక్షల విలువగల సిసి రోడ్డు పనులను మరియు సీఆర్ఆర్ నిధులతో మంజూరైన సుమారు 5 లక్షల విలువగల సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ కోస్న లక్ష్మికిష్టయ్య యాదవ్.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బట్టు మహేష్,గ్రామ మహిళ సమైఖ్య అధ్యక్షురాలు కోస్న పావని మల్లేష్ యాదవ్, వార్డ్ మెంబర్లు కోస్న మమత శ్రీశైలం యాదవ్,తుమ్మల మహేందర్ రెడ్డి,నాగం శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కోస్న కిష్టయ్య యాదవ్,మాజీ ఉప సర్పంచ్ కౌకుంట్ల మధుసూదన్ రెడ్డి,విశ్రాంత మండల విద్యాశాఖాధికారి పీసరి అంజిరెడ్డి,వీబీకే నోముల సరిత రవిందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోస్న అంజయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంత మల్లయ్య, బొంత ఎల్లయ్య,కారోబార్ కోల మచ్చగిరి గౌడ్,నోముల సుమీల అంజిరెడ్డి,తుమ్మల రమణ నర్సిరెడ్డి,కోల భాగ్యమ్మ,బొంత అండమ్మ,బట్టు జానకీ, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారులు తమ హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది

**మిలియన్ మార్చ్ యాది సందర్భంగా చలో గన్ పార్క్ హైదరాబాద్ విజయవంతం**

**ఖమ్మం నుండి బయలుదేరిన 100 మంది తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు**



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఆంధ్ర పాలకులను గడగడ వనికించిన మిలియన్ మార్చ్ దినం యాది సందర్భంగా రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో 33 జిల్లాల నుండి తెలంగాణ ఉద్యమకారులు చలో హైదరాబాద్ లో భాగంగా గన్ పార్క్ దగ్గరకు బయలుదేరి వెళ్లారు . అక్కడ తెలంగాణ ఉద్యమకారులు అందరూ మరొకసారి సమావే శం అయ్యి అమరవీరులకు నివాళులర్పించారు . తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక ఏర్పాటు లో ఉద్యమకారులు అందరూ పొలిటికల్ జెఏసి ఆధ్వర్యంలో నభూతో న భవిష్యత్తు అనే దిశలో ప్రాణాలకు తెగించి, లాఠీ దెబ్బలు తిని ,జైలు పాలై సర్వశీ కోల్పోయారు . వివిధ రాజకీయ పార్టీలు , సంఘాలు తెలంగాణ నే ఏజెండాగా పనిచేస్తూ మద్దతు తెలుపుతూ సహకరించారు . ఆనాడు ఉద్యమంలో ఉమ్మడి జిల్లాల నుండి దాదాపు మిలియన్ ప్రజలు హాజరవడం అత్యంత ప్రధానమైనది . చరిత్రలో మిలియన్ మార్చ్ , సాగరహారం ఈ రెండు సంఘటనలు మహోన్నతమైనవి అని గుర్తు తెచ్చుకోవడం జరిగింది . మార్చి 15న జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారునికి ప్రశంసా పత్రాలు అందించి 6 గ్యారంటీల స్కీం లో ఉన్న ఆరో గ్యారంటీ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అయిన 250 గజాల ఇంటి స్థలం , ఇంటి నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు , 25,000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు . అలా జరగని పక్షంలో తెలంగాణ ఉద్యమకారులు ఎవరు ఏ పార్టీలో ఉన్నా , ఏ సంఘాలో ఉన్న అందరూ ఒక గూటి కిందకి వచ్చి తమ హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు . రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా సరే తమ హక్కులను సాధించుకోవడం జరుగుతుందని తెలిపారు . డా.కే.వి. కృష్ణారావు రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తెలంగాణ రాష్ట్రం , పసుపులేటి నాసరయ్య ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సీనియర్ తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్ , నెలవెల్లి వెంకటేశ్వరావు , భుక్య శ్రీనివాస్ నాయక్ , బి.వి. గ్లోరి , అమీన్ పాషా,గాలి రాము గౌడ్ , ఇనుప శ్రీను , ఉటుకురి అశీకాలు , సైదులు , వెంకట్ , లశీజపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ ఆహ్వాన శుభ పత్రిక ఆవిష్కరణ

**చౌటుప్పల్, మార్చి10, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఈనెల 13,14,15, తేదీలలో జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనెల 15 తేదీన శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగునున్నది ఇందులో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం ఆహ్వాన శుభ పత్రికను మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోశిక వినయ్ ల చేతుల మీదుగా ఆలయ ఆవరణలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్వామివారి బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం, ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి ఊదరి శంకర్, కార్యవర్గ సభ్యులు ఎలక రాజు మల్లేష్,ఉదరి శ్యామ్,ఉష్కాగులశ్రీనివాస్, కాసుల వెంకటేష్, ఆరుట్ల లింగస్వామి,చేవగోని మహేష్ గౌడ్,గంగిరెడ్డి నాగలక్ష్మి, ఊదరి మారయ్య,గట్టు పవన్, మంచిగంటి భాస్కర్ గుప్తా, బత్తుల శ్రీశైలం, కాసుల వెంకటేష్,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మంప్రతినిధి:** త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ ప్రతినిధులతో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. అలారం, ఫైర్ సేఫ్టీ పరికరాలు పరిశీలించారు. సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ సిబ్బందికి తెలిపారు. ఎన్నికల సామాగ్రి భద్రత అత్యంత ముఖ్యమని, సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, ఆర్ అండ్ బి డిఇ లఖన్ నాయక్, ఏఇ లలిత, ఎన్నికల డిటి అన్సారీ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి ఎం. కిషోర్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి ఎల్. సతీష్ బాబు, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఐఎన్ సి పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణప్రసాద్, అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మంప్రతినిధి:** త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ ప్రతినిధులతో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. అలారం, ఫైర్ సేఫ్టీ పరికరాలు పరిశీలించారు. సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ సిబ్బందికి తెలిపారు. ఎన్నికల సామాగ్రి భద్రత అత్యంత ముఖ్యమని, సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, ఆర్ అండ్ బి డిఇ లఖన్ నాయక్, ఏఇ లలిత, ఎన్నికల డిటి అన్సారీ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి ఎం. కిషోర్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి ఎల్. సతీష్ బాబు, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఐఎన్ సి పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణప్రసాద్, అధికారులు, తదితరులు ఉన్నారు.





## మండల సమైఖ్య కార్యాలయంలో ఓబీ గ్రామ సంఘాల ప్రతినిధులకు శిక్షణ

### సీనియర్ సీఆర్పీలతో శిక్షణ కార్యక్రమం

క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 10: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం మంగళవారం రోజు మండల కేంద్రంలో మండల సమైఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య ఓబీ,గ్రామ సంఘాల ప్రతినిధులకు సీనియర్ సీఆర్పీలతో శిక్షణ సమావేశ కార్యక్రమం నిర్వహించినారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డిఆర్డీఓ జంగారెడ్డి హాజరయ్యారు. డీపీఎం ఫైనాన్స్ బీఎల్ వెంకటేశం,డీపీఎం ఫార్మ్-నాన్ ఫార్మ్ రవీందర్, మండల ఏపీఎం జి. నరసింహ, డీఆర్పీ హరిలాల్,మండల సమాఖ్య అధ్యక్షురాలు రచ్చ పల్లవి జ్ఞానేశ్వర్,సీసీ లు హరిబాబు,కొమురయ్య,సీఆర్పీలు వాణి,రేణుక,మండల సమైఖ్య సీవో చంద్ర స్వామి, మండల సమైఖ్య అకౌంటెంట్ యాస మానస,గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి జన్మదినోత్సవం

### శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెసు పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు



క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 10: తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్(ఆర్టీఐ)బోరెడ్డి అయోధ్య రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా హైదరాబాదులో కమిషనర్ చాంబర్లో శాలువా కప్పి పూలబోకే అందించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెసు పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు శు భాకాంక్షలు తెలిపారు. మాట్లాడుతూ అన్న మరెన్నో ఉన్నత పదవులు అలరించాలని ఆ యాదగిరి లక్ష్మి నరసింహ స్వామి,రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటూ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పి ఆర్ ఓ గా పని చేసి,రాష్ట్ర సమాచారం కమీషనర్ గా పదవిని పొందిన అయోధ్య రెడ్డి అన్న ప్రజాసేవకే అంకితమై ప్రజలతో మమేకమైన నాయకుడు. అందరికీ ఎప్పుడు అందుబాటులో ఉండే నాయకుడు బోరెడ్డి అయోధ్య రెడ్డి. ఈ కార్యక్రమంలో సామల రవీందర్,జిల్లా జనరల్ సెక్రెటరీ వాజిద్,జిల్లా కార్యదర్శి సోమ రవీందర్ రెడ్డి ,జితేందర్ గౌడ్,రవి గౌడ్,ప్రకాష్,లోక్ దాస్, ఉప్పలయ్య,ఉపేందర్ మాల, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయ్ పూలే129వ వర్ధంతి



క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 10: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో మంగళవారం సావిత్రిబాయ్ పూలే 129వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న మున్సిపల్ ఛైర్పర్సన్ బాలమణి భాస్కర్ మరియు వైస్ చైర్మన్,కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ సిబ్బందీతో సమావేశం నిర్వహించిన మున్సిపల్ ఛైర్పర్సన్ బీజన బాలమణి భాస్కర్



క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 10:: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంగళవారం రోజున మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి సిబ్బంది అందరూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని,ఆలేరు మున్సిపాలిటీ పరిశుద్ధమైన పట్టణంగా తీర్చిదిద్దుటకు సిబ్బంది అందరూ కృషి చేయాలని తెలియజేసినారు మరియు సిబ్బంది యొక్క సమస్యలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బిజన బాలమణి భాస్కర్,కమిషనర్ కె శ్రీనివాస్ రెడ్డి,మేనేజర్ బి జగన్ మోహన్,2వ వార్డ్ కౌన్సిలర్ వానరసి మరియమ్మ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాగేవాడు ఒక్కడే.. కానీ ఏడుస్తున్న కుటుంబాలు ఎన్నో!

**మద్యం నేడు ఇది కేవలం ఒక పానీయం కాదు, రాష్ట్ర ప్రభుత్వాల ఖజానాలను నింపే కామధేనువు.కానీ, అదే సమయంలో లక్షలాది కుటుంబాల పాలిట కాలయముడు.ఒకవైపు కోట్లాది రూపాయల రాబడి, మరోవైపు ఛిన్నాభిన్నమవుతున్న సామాన్య జీవితాలు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) వెల్లడించిన గణాంకాలు వింటే ఎవరికైనా వెన్నులో వణుకు పుట్టక మానదు. భారతదేశంలో సుమారు 16 కోట్ల మంది మద్యం తాగుతుండగా, అందులో 1.5 కోట్ల మంది పూర్తిస్థాయిలో దానికి బానిసలైపోయారు.**

అత్యంత విచారకరమైన విషయం ఏమిటంటే, దేశ భవిష్యత్తును నిర్మించాల్సిన 18 నుండి 35 ఏళ్ల మధ్య వయస్సు గల యువత ఈ మత్తులో చిక్కుకుపోవడం. గ్రామీణ ప్రాంతాల్లో 25 శాతం, పట్టణాల్లో 32 శాతం పురుషులు క్రమం తప్పకుండా మద్యం సేవిస్తున్నారని సర్వేలు చెబుతున్నాయి. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే, రోజుకు సగటున 20 లక్షల లీటర్ల మద్యం గొంతు దిగుతోంది. పండుగలు, వారాంతాల్లో ఈ ప్రవాహం రెట్టింపు అవుతోంది. ఒక సామాన్య మధ్యతరగతి లేదా పేద కుటుంబం తన కష్టార్జితంలో 20 శాతం కేవలం మద్యం కోసమే ఖర్చు చేస్తోందంటే, అది ఆ కుటుంబ ఆర్థిక వెన్నెముకను ఎంతలా దెబ్బతీస్తుందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వాలకు మద్యం అనేది ఒక ప్రధాన ఆదాయ వనరుగా మారింది. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు రూ. 30,000 కోట్లు, తెలంగాణలో రూ. 25,000 కోట్లు వార్షిక ఆదాయం ఈ వ్యాపారం నుండే వస్తోంది. అంటే రాష్ట్ర మొత్తం రాబడిలో సుమారు 15 నుండి 25 శాతం వాటా మద్యం అమ్మకాలదే. ఈ ఆదాయంపై ఉన్న మక్కువతో ప్రభుత్వాలు సంక్షేమ పథకాలకు నిధులు సమకూర్చుకుంటున్నాయి. కానీ ఇక్కడే ఒక విరుద్ధమైన పరిస్థితి నెలకొంది. మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయంతో ప్రజలకు పథకాలు ఇస్తూ, అదే మద్యంతో ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గల్లీ గల్లీకి మద్యం దుకాణాలు విస్తరించడం, అనుమతులు సులభతరం చేయడం వెనుక ఉన్నది కేవలం ఆదాయ కాంక్షేనని స్పష్టమవుతోంది. మద్యం సేవించడం వల్ల కలిగే అనర్థాలు కేవలం హ్యాంగోవర్‌తో ముగిసిపోవు. అది శరీరంలోని ప్రతి అంగాన్ని నిర్వీర్యం చేస్తుంది. మద్యం వల్ల కాలేయం పూర్తిగా దెబ్బతిని మరణించే వారి సంఖ్య ఏటా పెరుగుతోంది. జ్ఞాపకశక్తి తగ్గడం, మానసిక అస్థిరత, నిర్ణయాధికారం కోల్పోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. గ్యాస్ట్రిక్ అల్సర్లు, ప్యాంక్రియాటైటిస్ వంటి సమస్యలు ప్రాణాంతకమవుతున్నాయి. వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రభుత్వ ఆసుపత్రులలో చేరుతున్న రోగుల్లో 40 శాతం మంది మద్యపాన సంబంధిత వ్యాధులతోనే వస్తున్నారు. ఏడాదికి 2.5 లక్షల మంది మద్యం వల్ల చనిపోవడం అనేది యుద్ధంలో జరిగే ప్రాణనష్టం కంటే దారుణమైనది. మద్యం ప్రభావం కేవలం తాగే వ్యక్తితోనే ఆగిపోదు. అది ఒక చెయిన్ రియాక్షన్ లాంటిది. ఒక వ్యక్తి తాగి ఇంటికి వస్తే, అక్కడ భార్యకు వేధింపులు, పిల్లలకు భయం, తల్లిదండ్రులకు ఆవేదన మిగులుతాయి. మద్యం మత్తులో జరిగే గృహ హింస కేసుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఆర్థికంగా చూస్తే, మద్యం సేవించే పేద కుటుంబాల్లో పిల్లల చదువులు ఆగిపోతున్నాయి. పౌష్టికాహారం కరువవుతోంది. రుణాల ఊబిలో చిక్కుకుని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రోడ్డు ప్రమాదాల్లో 35 శాతం మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్లే జరుగుతున్నాయి. అంటే, తప్పు చేసిన వాడు మాత్రమే కాదు, అమాయక బాటసారులు కూడా ప్రాణాలు కోల్పోతున్నారు. ఒకవైపు టీవీల్లో, పత్రికల్లో మద్యపానం ఆరోగ్యానికి హానికరం అని ప్రకటనలు ఇస్తూనే, మరోవైపు కొత్త మద్యం బ్రాండ్లను ప్రవేశపెట్టడం ప్రభుత్వాల ద్వంద్వ విధానానికి నిదర్శనం. మద్యం నిషేధం అనేది ఒక రాజకీయ సాధనంగా మారిపోయింది. బీహార్ వంటి రాష్ట్రాల్లో నిషేధం విధించినా, అక్కడ అక్రమ మద్యం (నాటు సారా) ప్రవాహం పెరిగి, నకిలీ మద్యం తాగి వందలాది మంది మరణించడం చూస్తున్నాం. అంటే, కేవలం నిషేధం విధిస్తే సరిపోదు, దాని వెనుక ఉన్న డిమాండ్ ను తగ్గించే దిశగా అడుగులు పడాలి. ఆదాయం పోతుందనే భయంతో ప్రభుత్వాలు ఈ విషయంలో మొక్కుబడి చర్యలకే పరిమితమవుతున్నాయి. ఈ సంక్షోభం నుండి బయటపడటానికి బహుముఖ వ్యూహం అవసరం, మద్యం దుకాణాల పనివేళలను తగ్గించాలి. విద్యాసంస్థలు, ప్రార్థనా మందిరాలకు సమీపంలో దుకాణాలను కచ్చితంగా తొలగించాలి. 21 ఏళ్ల లోపు వారికి మద్యం అమ్మకూడదనే నిబంధనను కఠినంగా అమలు చేయాలి. పాఠశాల స్థాయి నుండే మద్యం వల్ల కలిగే అనర్థాలను పాఠ్యాంశాల్లో చేర్చాలి. బాధితుల కోసం ప్రతి జిల్లాలో ఉచిత పునరావాస కేంద్రాలను (=వష్తుఎఅశ్రీఖ్‌ఆశీఅ జవత్‌వతీం) ఏర్పాటు చేయాలి. కేరళ వంటి రాష్ట్రాలు పర్యాటక రంగం ద్వారా ఆదాయాన్ని పెంచుకున్నాయి. మన రాష్ట్రాలు కూడా ఐటి, తయారీ రంగం మరియు పర్యాటకంపై దృష్టి సారించి మద్యంపై ఆధారపడటాన్ని తగ్గించాలి. ఇది కేవలం ప్రభుత్వం చేయాల్సిన పని కాదు. స్వచ్ఛంద సంస్థలు, కుల సంఘాలు, యువజన సంఘాలు మద్యం వ్యతిరేక ప్రచారాన్ని ఉద్యమంలా చేపట్టాలి. రాష్ట్ర ఖజానా నిండటం ముఖ్యం కాదనలేం, కానీ ఆ నిధులు ప్రజల రక్తం మరియు కన్నీళ్లతో కూడినవి కాకూడదు. ఆదాయం కంటే ప్రజల ఆరోగ్యమే పరమావధిగా పాలకులు ఆలోచించాలి. ఆరోగ్యవంతులైన పౌరులే దేశానికి నిజమైన సంపద. మద్యం రక్కసి బారి నుండి సమాజాన్ని రక్షించకపోతే, రాబోయే తరాలు బలహీనమైన ఆరోగ్యంతో, విచ్ఛిన్నమైన కుటుంబ వ్యవస్థతో పోరాడాల్సి వస్తుంది. ఇప్పటికైనా పాలకులు, ప్రజలు మేల్కోవాలి. మద్యం లేని సమాజం ఒక కల కావచ్చు, కానీ నియంత్రిత మరియు బాధ్యతాయుతమైన సమాజం సాధ్యమే. ప్రభుత్వాలు ఆదాయం వెనుక పరిగెత్తడం ఆపి, ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా అడుగులు వేయాలని ఆశిద్దాం.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

## యువ క్రికెటర్లకు ప్రేరణ

**తొలి**సారిగా కపిల్ దేవ్ సార్థ్యంలోని క్రికెట్ టీమ్ ప్రపంచ కప్ గెలిచిన 1983 నుంచి ఇప్పటి వరకు అనేక మార్పులు వచ్చాయి. క్రికెట్‌లో రూల్స్ మారాయి. అనేక నిబంధనలు వచ్చి పడ్డాయి. ట్వంటీ ట్వంటీ వచ్చింది. కొత్తగా ఐపిఎల్ మ్యాచ్‌లు వచ్చాయి. ఇవన్నీ కూడా యువ క్రెటర్లను ఆకర్షిస్తున్నాయి. ఇలా ఎన్ని మార్పులు వస్తున్నా..భారత్ క్రికెట్ వన్నె తగ్గకుండా పోరాడుతున్న స్ఫూర్తి అభినందనీయం. అంతేకాదు.. భారత్ క్రికెట్‌లో కొత్త నీరు నిరంతరంగా ప్రవహిస్తూనే ఉంది. సచిన్ టెండూల్కర్, గంగూలీ, యువరాజ్ సింగ్, జడేజా, వీరేంద్ర సెహ్వాగ్ ఇలా ఎందరో క్రికెటర్లు మన టీమ్ పనితనాన్ని మెరుగు పర్చారు. ధోనీ, విరట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి వారు క్రికెట్ స్వరూపాన్నే మార్చేశారు. ఇక మొన్న జరిగిన టీ ట్వంటీ వరల్డ్ కప్ ఇప్పుడు ఎక్కడ చూసినా క్రికెట్ కోచింగ్ సెటర్లు వెలిశాయి. ప్రతి ఇంట్లో ఒకరు క్రికెట్ బ్యాట్ పట్టుకుని మైదానంలోకి పరుగెడుతున్నాడు. ఇది ఓ రకంగా ప్రేరణ. యువతకు స్ఫూర్తి. అటు విమెన్ క్రికెట్ అయినా, ఇటు మెన్ క్రికెట్ అయినా ప్రతి ఒక్కరూ శిక్షణకు దిగుతున్నారు. మొత్తంగా టీమిండియా వరుసగా రెండోసారి, మొత్తంగా మూడో పర్యాయం టీ20 ప్రపంచకప్‌లో చాంపియన్‌గా నిలిచింది. అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ వంటి యోధులు ఇప్పుడున్న జట్టుకు వెన్నముక గా నిలిచారు. జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌ను ముందుండి నడిపించాడు. అవసరమనుకున్న ప్రతిసారీ వికెట్ పడగొట్టి ప్రస్తుత తరంలో ప్రపంచ అత్యుత్తమ బౌలర్‌గా తనపేరును సార్థకం చేసుకున్నాడు. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, మూడోసారి ఈ కప్పును దక్కించుకొని మరే జట్టుకూ సాధ్యమవని అరుదైన ఘనతను అందుకొంది. ఈ అద్భుతానికి సాక్షిగా నిలిచిన అహ్మదాబాద్ స్టేడియంలో మూడేళ్లక్రితం వన్డే ప్రపంచకప్ ఫైల్లో ఎదురైన పరాజయ భారాన్ని దించేసుకుంది. ఆతిథ్య జట్టుకు కప్పు దక్కదన్న సెంటిమెంట్‌ను పటాపంచలు చేసింది. ఇలా ఎన్నో రికార్డుల పరంపరలు, మధురస్మృతులను క్రికెట్ అభిమానులకు అందించిన భారత జట్టు విజయం చిరస్మరణీయం. అహ్మదాబాద్ స్టేడియంలో పరుగులను రాబట్టడం కష్టమే అయినా, 255 పరుగుల కొట్టి, పటిష్టమైన న్యూజిలాండ్ జట్టును ఢీకొటటిన తీరు యువ క్రికెటర్లకు స్ఫూర్తాదాయకం. క్రికెట్ అభిమానలకు విమెన్స్ డే ఆదివారం పండ గనిపించింది. రెండేళ్ల క్రితం టీ20 ప్రపంచకప్ గెలిచిన టీమిండియాలోని రోహిత్



పోటీల్లో భారత్ మరోమారు సత్తా చాటింది. ఇందులో గమనించాల్సిన విషయం ఏమంటే సంజూ శంసన్ విశ్వరూపం. అతడి ఆటతీరు చూడగానే సమయానుకూలంగా ధోనీలా, విరాట్‌లా, రోహిత్ శర్మలా విజృంభించగల నైపుణ్యం కనిపించింది. అన్నింటికి మించి అతను చేసిన ఓ చిన్న పని భారత ఔన్నత్యాన్ని, క్రికెట్ గొప్పతనాన్ని చాటింది. ఇంగ్లడ్తో జరిగిన సెమీస్‌లో సెంచరీ మిస్ అయిన సంజూ శాంసన్ మ్యాన్ ఆఫ్‌ది మ్యా,÷-÷-గా ఎన్నికయ్యాడు. కానీ భారత్ విసిరిన 250 పైన పరుగుల ఛాలెంజ్‌లో ఇంగ్లడ్ యువ కిశోరం బెథెల్ అద్భుతంగా రాణించాడు. ఒంటరి పోరుతో సెంచరీతో భారత్‌కు వణుకు పుట్టించాడు. అతను ఔట్ కాకుండా ఉంటే...భారత్ వెనుదిరుగేదే. సంజూ శాంసన్ తనకు దక్కిన మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును బెథెల్‌కు అందించారు. అతనే నిజమైన హీరో అని పొగిడారు. సంజూ చేసిన ఈ ఒక్క పనితో భారత్ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటింది. అయితే అదే సంజూను మనం గుర్తించి, జట్టులోకి తీసుకోవడం లో రాజకీయాలు ఆడామని ఒప్పుకోవాల్సిందే. ప్రతిభకు ఏదీ అడ్డం కాదని, క్రీడల్లో రాజకీయాలు ఉండరాదని మనం గుర్తించాలి. అందులే ఇలాంటి వారందరినీ స్ఫూర్తిగా యువతలో కొత్త ఆశలు చిగురింప చేశారు. క్రికెట్‌లోచోటు దక్కేది 11 మందికే అని తెలిసినా భారత యువరక్తం ఇప్పుడు లక్షల్లో శిక్షణ తీసుకుంటున్నారు. తామూ క్రికెటర్లుగా ఎదగాలనుకుంటున్నారు. ఇలాంటి వారు జాతీయ జట్టులో చోటు దక్కించుకోకున్నా, క్రికెట్‌ను నిలబడెతున్నారని తెలుసుకోవాలి. అందుకే అక్షర్ పటేల్ ఆల్‌రౌండ్ మెరుపులతో టీమిండియా ఆధిపత్యానికి ఎదురులేక పోయింది. జట్టులోని ఆటగాళ్లంతా కలిసికట్టుగా కదంతొక్కి ప్రపంచకప్ సంగ్రామంలో భారత్ మరోమారు విశ్వవిజేతగా ఆవిర్భవించడంలో విశేషంగా దోహదపడ్డారు. సమర్థ నాయకుడిగా ముందుండి నడిపించిన సూర్యకుమార్ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈ విజయంతో భారత్‌కు ఐసీసీ ట్రోఫీలు అందించిన దిగ్గజాలు కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ సరసన నిలిచాడు. ప్రపంచ క్రికెట్‌లో ఆధిపత్యాన్ని చాటుకుంటున్న భారత జట్టు సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. కపిల్ డెవిల్స్, ధోనీ సేన, రోహిత్ బృందం అద్భుత విజయాలను మరిపిస్తూ.. మరో విశ్వకప్పును ఒడిసి పట్టుకుంది. న్యూజిలాండ్‌ను ఏకపక్షంగా నిలువరించిన సూర్యకుమార్ సేన యావద్భారతావని గర్వించే ప్రదర్శన కనబరచింది. రెండేళ్ల క్రితం జరిగిన టోర్నీలో టైటిల్ గెలిచిన భారత జట్టు ఈసారి ట్రోఫీ నిలబెట్టుకొని సరికొత్త చరిత్ర సృష్టించింది. మొత్తంగా శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాలాంటి కీలక ఆటగాళ్లు ఇప్పుడు జట్టులో లేరు. అయినా, ఆ సీనియర్లు లేరన్న లోటు లేకుండా యువ క్రికెటర్లు అద్భుతంగా రాణించారు. ఇదే టీమిండియా బలం అని నిరూపించారు. కొత్త రక్తం వస్తూనే ఉంటుందని నిఊపించారు. టీమిండియా ఈసారి టోర్నీ ఆసాంతం అద్భుమైన ప్రదర్శనతో ఆకట్టుకుంది. టోర్నమెంట్ మొత్తంగా సూపర్-8 దశలో దక్షిణాఫ్రికాతో పరాజయం మినహా అన్ని మ్యాచుల్లోనూ విజయదుందుభి మోగించి సత్తా చాటుకుంది. మూడుసార్లు 250కి పైగా స్కోర్లు నమోదు చేయడం మన జట్టు యువ బ్యాటర్ల సత్తాకు నిదర్శనం. ఛేదన అయినా, లక్ష్యాన్ని నిర్దేశించడంలో అయినా జట్టు రాటుదేలిందనే చెప్పాలి. ఇలాగే కొనసాగితే రేపు జరిగే అనేక పోటీల్లో విజయం మనదే అవుతుంది. ఈ చిరస్మరణీయ గెలుపులో ఆటగాళ్ల పట్టుదల, ప్రతిభకు తోడు కోచ్ గౌతమ్ గంభీర్ పాత్ర ఎనలేనిది.

# అబద్దాల ప్రచారం మాని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్




**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 10:** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి,ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజల డబ్బుతో కేరళ రాష్ట్రంలో అబద్ధపు ప్రచారం చేస్తూ మలయాళ పత్రికల్లో కోట్ల రూపాయల ప్రకటనలు ఇస్తూ ప్రజల్ని మోసం చేస్తున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ విమర్శించినారు.ఇప్పటికైనా అబద్దాలు మాని ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.మంగళవారం పోచంపల్లి మండ లం పిల్లాయిపల్లి సిపిఎం గ్రామ శాఖ సమావేశం కంజర్ల అశోక్ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ మన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి,కేరళలోని లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్) ప్రభుత్వానికి 'నక్కకు నాగలోకానికి' ఉన్నంత తేడా ఉందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు ఇప్పటికీ అమలు కాలేదని నెలకు ?4,000 పింఛను హామీ ఇప్పటికీ నెరవేర్చలేదని, నిరుద్యోగులకు భృతి ఇవ్వలేదని,రైతు భరోసా ఐదు విడతల్లో ఇవ్వాల్సి ఉండగా ఇప్పటికే మూడు దఫాలు ఎగగొట్టారని అన్నారు. వ్యవసాయ కార్మికులకు 'కూలీ బంధు' పేరుతో రెండు సంవత్సరాలుగా కేవలం సర్వేలు మాత్రమే చేస్తున్నారని,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎక్కడ బాయే, దళిత బంధు బదులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బందు ఎక్కడా అమలు చేశారని విమర్శించారు. గ్యాస్ సబ్సిడీ లేదు, ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా యాదాద్రి జిల్లాకు వచ్చి మూసీ మురికిని అరికడతామన్న హామీ గుర్తులేదా..?ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేని ముఖ్యమంత్రి కేరళ రాష్ట్రంలో మాత్రం అబద్ధపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పేదల నివాసాలపై బుల్డోజర్లు పంపి ఇళ్లను కూల్చి ప్రజలను రోడ్డుపైకి నెట్టిన సంఘటన ప్రజలు మరిచిపోతారని అన్నారు.కేరళ రాష్ట్రంలోని ఎర్రజెండా ప్రభుత్వం పేదల కోసం 5 లక్షల పక్కా గృహాలను నిర్మించి ఒకే రోజు గృహప్రవేశాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. దళితులను పూజారులుగా నియమించి శతాబ్దాలుగా కొనసాగుతున్న కుల వివక్షకు సవాల్ విసిరిందని, వివక్షపై యుద్ధం ప్రకటించిందని ఆయన కొనియాడారు. ఇది సామాజిక సమానత్వానికి గొప్ప ఉదాహరణగా నిలిచి దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందిందని తెలిపారు.మన రాష్ట్రంలో ఈ ప్రభుత్వంలో నాగర్‌కర్నూల్ పరిధిలో పసిపాప మరణించిన ఘటనలో ఇప్పటికీ ఆధిపత్య కులాల వారికి రాజకీయ మద్దతు కొనసాగుతుందో ఈ ఒక్క ఘటన ద్వారా తెలిసిపోయిందని అన్నారు. దళితులకు రక్షణ కల్పించడంలో కేరళ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందని నీతి ఆయోగ్ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. శ్రామికుల హక్కుల కోసం 'లేబర్ కోడ్స్'కు వ్యతిరేకంగా కేరళ ప్రభుత్వం ముందుండి పోరాటం చేస్తోందని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వాలు పరిపాలన చేస్తున్న మన రాష్ట్రంలో, కర్ణాటక రాష్ట్రంలో కార్మికులపై భారం మోపుతూ 11 గంటల పని విధానాన్ని అమలు చేయాలని ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు.వ్యవసాయ కార్మికులకు ప్రత్యేక చట్టం తెచ్చి చట్టబద్ధ హక్కులు కల్పించిన ఏకైక రాష్ట్రం కేరళ మాత్రమేనని తెలిపారు.కేరళలో భూమి లేని పేదలకు భూమి హక్కులు కల్పించే కార్యక్రమాలు అమలవుతున్నాయని,ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం,డిగ్రీ వరకు ఉచిత విద్య అందిస్తూ ప్రజా విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని తెలిపారు.కానీ మనరాష్ట్రంలో, కర్ణాటక రాష్ట్రాల్లో ఇన్సూరెన్స్ పేరుతో వైద్య రంగాన్ని కంపెనీలకు ధారాదత్తం చేస్తూ, విద్యను కార్పొరేట్ రంగానికి అప్పగిస్తున్నారని దుయ్యబట్టారు.ఇప్పటికైనా ఇతర రాష్ట్రాల్లో అబద్ధపు ప్రకటనలు మాని మన రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వము అమలు చేయాలని నర్సింహ సూచించారు.ఈ సమావేశంలో సిపిఎం మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి,మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు,గూడూరు బుచ్చిరెడ్డి,అందెల జ్యోతి,శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి,గ్రామ నాయకులు పగిళ్ల గంగారెడ్డి, మల్లారెడ్డి,బాత్క బిక్షపతి,కాగు నర్సింహ,తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ కల్వకుంట్ల

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం)మార్చి 10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్వేపల్లి గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన పది లక్షల విలువగల సిసి రోడ్డు పనులను మరియు సీఆర్ఆర్ నిధులతో మంజూరైన సుమారు 5 లక్షల విలువగల సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏశబోయిన వెంకటేశం, వార్డ్ నెంబర్లు పంది మహేష్, కొమ్ము స్వామి,గ్యార నరేష్, మద్రిపల్లి దశరథ,మణిపూరి మార్కండేయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏశబోయిన రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్వకుంట్ల రంగా రెడ్డి,కల్వకుంట్ల సుదర్శన్ రెడ్డి,మల్లెల సిద్దులు,దంతురి విజయ్ కుమార్,ఏశబోయిన స్వామి,కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు జక్క దయాకర్ రెడ్డి, కల్వకుంట్ల అమరేందర్ రెడ్డి,రిటైర్డ...

## సమస్యలు పరిష్కరించాలని వినతి

**తుర్కయంజాల్, మార్చి 10:** జీహెచ్ఎంసీ ఆదిభట్ల సర్కిల్ తుర్కయంజాల్, తొర్రూరు డివిజన్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సర్కిల్ డీసీ సత్యనారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తుర్కయంజాల్ బీజేపీ అధ్యక్షుడు ఎలిమినేటి నర్సింహారెడ్డి మాట్లాడుతూ బ్రాహ్మణపల్లి ఎక్స్‌రోడ్డు సాగర్ హైవే నుంచి తొర్రూరు వరకు వీధి దీపాలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వెంటనే స్ట్రీట్ లైట్లు, సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే మునగనూరులో పదేళ్ల నుంచి నివాసముంటున్ నకాలనీల్లో సరైన రోడ్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సురేష్ నందగిరి, గుండ కృష్ణ, యాటలి శేఖర్ రెడ్డి, ఎలిమినేటి భరత్ రెడ్డి, అనిల్, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందాలి

**తుర్కయంజాల్, మార్చి 10:** కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి గడపకు అందాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆదేశించారు. ఆదిభట్ల సర్కిల్ తుర్కయంజాల్ రాగన్నగూడలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జోనల్ కమిషనర్ చంద్రకళతో కలిసి ఎమ్మెల్యే రంగారెడ్డి పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లేలా పనిచేయాలన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి పట్టణం అభివృద్ధి చెందాలన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో లిఖితపూర్వకంగా రాసిచ్చానని... ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని రంగారెడ్డి అన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, శానిటేషన్ విషయం లో అధికారులు అలసత్వం వహించొద్దని ఎమ్మెల్యే రంగారెడ్డి ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తకుర్మ సత్తయ్య, కొశికె ఐల య్య, కాకుమాను సునీల్, డీసీ సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొ న్నారు.

## పేదింటి బిడ్డకు బీజేపీ నేత ఆపన్నహస్తం

**తుర్కయంజాల్, మార్చి 10:** పేదరికం కారణంగా చదువు కొనసాగించడానికి ఇబ్బంది పడుతున్న ఆడబిడ్డకు అండగా నిలిచి బీజేపీ నాయకుడు ఎలిమినేటి నర్సింహారెడ్డి దాతృత్వం చాటుకున్నారు. తుర్కయంజాల్ రాగన్నగూడలోని బ్రిలియంట్ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గంగాపురం ప్రణతికి చదువు నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ప్రతి సంవత్సరం తన సొంత నిధులతో ఫీజులు చెల్లిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఏడాదికి సంబంధించిన ఫీజును మంగళవారం రోజున చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఆర్ టీం సభ్యులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# బస్వాపూర్ రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే కుంభం

### ఎమ్మెల్యే కుంభం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైతులు



క్రైమ్ మిర్రర్ వలిగొండ:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామ శివారులో ఉన్న బునాదిగాని చెరువులోకి సోమవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బస్వాపూర్ రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసి రైతుల చిరకాల కోరికను నెరవేర్చిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి బునాదిగాని కాలువ క్రింది రైతులు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,జిల్లా నాయకుడు బత్తిని సహదేవ్ గౌడ్,కాసుల వెంకన్న,కొండూరు సాయి,నాయకులు కార్యకర్తలు,అభిమానులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా నిర్విఘ్న ఫౌండేషన్ లోగో ఆవిష్కరణ

### మాజీ కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో విద్యా నిర్విఘ్న ఫౌండేషన్ లోగోను మాజీ కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు..విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం,పేద విద్యార్థులకు అండగా నిలవడానికి ఈ ఫౌండేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని వ్యవస్థాపక అధ్యక్షులు బోల్గురి ముకేష్ ని కొనియాడారు. భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవకారిణి జ్ఞానజ్యోతి సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని నిర్వాహకులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలకూరి నరసింహ గౌడ్,,పందుల భాస్కర్,మాదగోని రాజేష్,జిట్టగోని యాదయ్య,డాక్టర్ తోట నరసింహ చారి,బొజ్జ అంజి అరెళ్ల సైదులు,అయితగోని విజయ్,పందుల మల్లేష్,పందుల సంపత్ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు..


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# ప్రాజెక్టుల పేరిట ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్న గత, ప్రస్తుత ప్రభుత్వాలు : కొలను శంకర్ రెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎం అయితే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి మూసి ప్రక్షాళన ఏటీఎంగా మారిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ మహా నగరాన్ని మూడు కార్పొరేషన్లుగా ప్రకటించి భాగ్యనగర్ హిందువుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచారని, హిందువుల మనోభావాలను దెబ్బతీసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి చెందుతుందని, మూడు కార్పొరేషన్లు అభివృద్ధికి నోచుకోలేదని మహానగరంలో విలీనం చేయడం అంటే ఆ ప్రాంతం యొక్క అభివృద్ధిని పరిస్థితిని పరిగణలోకి తీసుకుంటే బాగుండేదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం భాగ్యనగర్ హిందువుల మనోభావాలను కాపాడాలని ఈ ఏర్పాటును పునః పరిశీలించాలని బిజెపి డిమాండ్ చేస్తుందని, మూడు కార్పొరేషన్లను విలీనం చేయడంతో రంగారెడ్డి జిల్లా పేరు ప్రశ్నార్థకంగా మిగిలిపోయిందని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల హామీలకు తెలంగాణ ప్రజలు ఆకర్షితులై అధికారాన్ని అప్పజెప్పితే ఆరు గ్యారెంటీలకు అతీగతీ లేకుండా పోయిందని, మూడు కార్పొరేషన్లు తెరపైకి తేవడం దురదృష్టకరమని, గత ప్రభుత్వం అవినీతి అక్రమాలకు పాల్పడితే కాంగ్రెస్ పార్టీ మరింత అవినీతికి పాల్పడుతున్నారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా గాలి మాటలు చెబుతున్న కాంగ్రెస్పై ప్రజలు తిరగబడే రోజు వచ్చిందని, వేలాదిమంది ప్రజల ఇండ్లను కూల్చడంతో ప్రజలు భయం గుప్పిట్లో బతుకుతున్నారని ఇందిరమ్మ రాజ్యం, సోనియా రాజ్యం, రాహుల్ రాజ్యమని ఒక విధానం లేకుండా భజన చేస్తున్నారని, రేవంత్ రెడ్డి తన ప్రవర్తనను ఇలాగే కొనసాగిస్తే భారతీయ జనతా పార్టీ అడ్డుకుంటుందని, కాంగ్రెస్ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారని, భారత రాష్ట్ర సమితికి గత అసెంబ్లీలో మెజార్టీ రాకుండా పార్లమెంటులో ఒక్క సీటు గెలవకుండా బుద్ధి చెప్పినా ఆ పార్టీకి ఇంకా బుద్ధి రాలేదని, ఆ పార్టీ కోవలోనే రేవంత్ రెడ్డి ప్రయాణం చేస్తున్నారని కొలను శంకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఈ నెల 12న జాబ్ మేళా నిర్వహణ ....

## జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం అర్క రెనాల్ట్ కంపెనీ లో ఉద్యోగాలు కల్పించుటకు మార్చి 12న (గురువారం) ఉదయం 10 గంటలకు జిల్లా కోర్టు ప్రక్కన గల అర్క రెనాల్ట్, ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్క రెనాల్ట్, ఖమ్మంలో ఫీల్డ్ సేల్స్ కన్సల్టెంట్స్, సేల్స్ టీం లీడర్స్, యూజ్డ్ కార్ ఎవల్యూటర్స్ ఉద్యోగాలకు ఏదేని డిగ్రీ, మెకానికల్ డిప్లొమా, బి.టెక్ మెకానికల్ అర్హత గలవారు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 18 వేల నుండి 30 వేల వరకు ఉంటుందని, ఇన్సెంటివ్స్ ఉంటాయని తెలిపారు. మొత్తం 35 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మం, సత్తుపల్లి, మధిర ప్రాంతాల్లో ఉంటాయని, ఆసక్తి అర్హత గల 22 నుండి 33 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి




**క్రైమ్ మిర్రర్,మంగపేట:** రోడ్డు భద్రత నియమాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, మంగపేట ఎస్ఐ టివీఆర్ సూరి అన్నారు. మండలంలోని చుంచుపల్లిలో డ్రగ్స్, రోడ్డు భద్రత నియమాల పై స్థానికులకు,వాహనదారులకి మంగళవారం అవగాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై టీవీఆర్ సూరి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హేచ్చరించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపి ప్రమాదానికి గురై ప్రాణాలు పోగొట్టుకోవద్దని అన్నారు. తరుచు కొందరు మైనార్లు వాహనలు నడపడం వల్ల ప్రమాధాలు జరుగుతున్నాయని అన్నారు. వాహనదారులు ఇన్సురెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబందించిన పత్రాలు దగ్గర ఉండేలా చూడాలన్నారు. ప్రమాదం జరిగిన తరవాత బాధపడే కన్నా ప్రమాదం బారిన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. యువత మాదకద్రవ్యాల వినియోగం వారి భవిష్యత్‌ను నాశనం చేస్తుందని వాటికి దూరంగా ఉండాలన్నారు. ఎవరైన డ్రగ్స్ సరఫరా చేసిన, అమ్మినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.

# కొరత లేదంటూనే ధరల పెంపు

## గ్యాస్ ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలి:సిపిఎం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 10:** దేశంలో సరిపడ చమురు,గ్యాస్ నిల్వలు ఉన్నాయని,కొరత లేదని చెప్తూనే,గ్యాస్ ధరలు పెంచి పేదప్రజలపై బారాలు వేయడం సరికాదని పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహారించు కోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం డిమాండ్ చేశారు. మంగళవారం రోజున గ్యాస్ ధరల పెంపును నిరశిస్తూ ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో కూరెళ్ళ- పుల్లాయిగూడెం రోడ్డుపై గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గృహ అవసరాల వాణిజ్య సిలిండర్లపై రెండింతల ధరల పెంపును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఉజ్వల పథకం లబ్ధిదారులను కూడ వదలి పెట్టకుండా గృహ అవసరాల గ్యాస్ వినియోగదారులపై రూ 60 ల పెంపు క్రూరమైనదని విమర్శించ్చారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్ పై రూ 114, 50 పైసలు పెంపుకూడ వినియోగదారులైన ప్రజలపై భారం పడుతుందని పేర్కొన్నారు. పచ్చిమాషియా వివాదం ఈ గ్యాస్ పెంపునకు కారణమని మోడీ ప్రభుత్వం సమర్థించుకోవడం దివాళాకోరుతనానికి నిదర్శనమని,ఇది ట్రంప్ ప్రభుత్వ యుద్దోన్మాద విధానాలకు మోడీ తలోగ్గి దేశ ప్రయోజనాలను విస్మరిస్తూ అమెరికా ప్రపంచ అధిపత్య విధానాలకు మోడీ ప్రభుత్వం సంసిద్ధత తెలుపుతుందని విమర్శించ్చారు. ఈ ధరల పెంపును తక్షణమే ఉపశమహరించుకోవాలిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య,పొన్నం రాజమల్లు, వెంకటేష్,అంజయ్య,నరసింహ, నరేష్,రాజేష్,నవీన్,చందు, పొన్నం అండాలు,సునీత, తదితరులు పాల్గొన్నారు.



# బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవాలకు ముఖ్య అతిథిగా కార్తీక్ రెడ్డికి ఆహ్వానం

**బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవాలకు ముఖ్య అతిథిగా కార్తీక్ రెడ్డికి ఆహ్వానం**



**గండిపేట్ :. ( క్రైమ్ మిర్రర్ ):** మైలార్ దేవ్‌పల్లి ప్రాంతంలో శ్రీ బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్ట కార్యక్రమాలు ఈ నెల 13, 14 మరియు 15 తేదీలలో భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నట్లు దేవాలయం కమిటీ సభ్యులు తెలిపారు. స్వస్తి శ్రీ విశ్వావసు నామ సంవత్సర పాల్గున శుద్ధ దశమి, ఏకాదశి సందర్భంగా ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 13 మార్చి (శుక్రవారం): ఉదయం 9 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవా చనం, రక్షాబంధనం, అంకురారోపణం, నవగ్రహ, వాస్తు, క్షేత్రపాలక, బ్రహ్మోధి మండల పూజలు, యంత్రాలకు అభిషేకం, అగ్నిప్రతిష్ఠ, లక్ష్మీ గణపతి హోమం, ధాన్య, ఫల, పుష్ప అధివాసాలు, మంగళహారతి తదితర పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం 5 గంటలకు ప్రగతి భవన్ ఎదుట మరియు సారధి యువజన సంఘం సమీపంలోని ప్రతిష్ట స్థలం నుంచి శ్రీ బొడ్రాయి ఊరేగింపు ప్రారంభమై వినాయక నగర్, దుర్గానగర్, ప్రగతి కాలనీ మీదుగా మైలార్ దేవ్‌పల్లి వరకు వెళ్లి తిరిగి ప్రతిష్ట స్థలానికి చేరుతుంది. 14 మార్చి (శనివా రం): ఉదయం 8 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, గర్తన్యాసం, యంత్ర ప్రతిష్ఠ, శ్రీ బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్ఠ, బలిదానం, పూర్ణాహుతి, ఆశీర్వచనం, పండిత సన్మానం నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1 గంట నుంచి అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుంది. 15 మార్చి (ఆదివారం): గ్రామస్తులందరూ ఉదయం తమ ఇళ్లలో ఒడిబియ్యం పోసుకుని, ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు భోనాలు సమర్పించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డిను ఆహ్వానిస్తూ దేవాలయం కమిటీ సభ్యులు ఆయనకు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాలను తులసి భానుమూర్తి శర్మ, ప్రవీణ్ కుమార్ కులకర్ణి, చంద్రకాంత్ మహరాజ్, ఆలంపల్లి శ్రీనివాసరావు పురోహితులు, రామ పూర్ణానంద శర్మ ఆధ్వర్యంలో దేవాలయం కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నోముల రాము యాదవ్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ యువజన అధ్యక్షులు అక్కెం రఘుయాదవ్, రాజేష్ యాదవ్, మైసి రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యుత్ ప్రైవేటీకరణను బిల్లును ఉపసంహరించుకోవాలి






విద్యుత్ జేఏసీ నాయకుల అల్టిమేట్ లేకుంటే సమ్మెలోకి వెళతాం

ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో): ఖమ్మం లో నేషనల్ కో ఆర్డినేషన్ కమిటీ ఇంజనీర్ వర్కర్స్ యూనియన్ తరపున మధ్యాహ్న భోజన విరామ సమయంలో విద్యుత్ శాఖ సూపర్ఇండెంట్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం తెలియజేసినారు . ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రజల మీద , భవిష్యత్తు మీద భారం పడే విధంగా విద్యుత్తును ప్రైవేటుపరం చేయడానికి ఈ పార్లమెంటు సమావేశాలలోనే బిల్లు ఆమోదా నికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకటించినది అని , ఈ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది . వినతిపత్రాన్ని మేనేజ్మెంట్కు కు అందజేసినది . ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు దేశ భవిష్యత్తు కు భారం , రైతులకు సామాన్య ప్రజలకు ఉద్యోగులకు నష్టం కలిగించే విద్యుత్ ను ప్రైవేటు వ్యక్తుల చేతులకు అప్పగించే కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉద్యోగులు , కార్మికులు , ఇంజనీర్లు అందరూ కలిసి ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నట్లు వారు తెలియపరిచారు . దేశ భవిష్యత్తు రైతుల , సామాన్య ప్రజానీకాలపై ఆర్థిక ప్రభావితం చేసే పరిస్థితి అని సబ్సిడీలు పోయి ప్రజలపై భారాలు పడతాయని తద్వారా అన్ని రకాల దరల పెరిగి , ద్రవ్యాలు బలం ఏర్పడి దేశం సంక్షేమంలోకి వెళుతుందని. తెలియపరిచినారు . ఈ కార్యక్రమంలో చైర్మన్ టి. శేషగిరిరావు , కో చైర్మన్ ఎం. సత్యనారాయణ రెడ్డి , కన్వీనర్ ఇంజనీర్స్ నాయకులు ఆనంద్ , డిప్లమా ఇంజనీర్స్ నాయకులు నాగమల్లేశ్వరరావు , ట్రేడియన్ నాయకులు కే నాగేశ్వరరావు , ముడిక శ్రీను , బీసీ సంఘ నాయకులు నాగేశ్వరరావు , ఓసీ సంఘ నాయకులు నరేష్ కుమార్ , శ్రీధర్ , ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .



# ఇఫ్తార్ విందు లో పాల్గొన్న దైద రవీందర్

**నకిరేకల్ క్రైమ్ మిర్రర్:** నకిరేకల్ లోని మసీద్ (మెయిన్ రోడ్) లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో గార్లపాటి రవీందర్ రెడ్డి నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు , యూసుఫ్, యూసుఫ్, వలీ,అఫ్రోజ్, అసిఫ్ , బాబా మరియు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత




**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** జడ్పీహెచ్ఎస్ జాన్‌పహాడ్ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, స్టేషనరీ సామగ్రి, కథల పుస్తకాలు పీఎంజేవై ఏదుల అంజి రెడ్డి ఆర్థిక సహాయంతో అందజేసారు. ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గుండ్రెడ్డి సైదిరెడ్డి, ఏదుల అంజి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అవసరమైన సౌకర్యాలను కల్పించడం లయన్స్ క్లబ్ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండా లింగయ్య, ఉపాధ్యాయులు, పూర్వ అధ్యక్షులు రామస్వామి జిలకర, క్లబ్ సభ్యులు గంధం శావయ్య, బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# సావిత్రీబాయి పూలే ఆశయ సాధనే యువత లక్ష్యం కావాలి

## నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి



గండిపేట్ :. ( క్రైమ్ మిర్రర్ ): ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనకడుగు వేయకుండా అక్షర జ్ఞానాన్ని పంచిన ధీరవనిత సావిత్రీబాయి పూలే అని, ఆమె పోరాట పటిమ నేటి యువతకు నిత్య స్ఫూర్తిదాయకమని రాజేంద్రనగర్ నియోజకవర్గం నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి నేత, పేర్కొన్నారు. దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త సావిత్రీబాయి పూలే వర్ధంతిని రాజేంద్రనగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పువ్వులతో,ఘనంగా అలంకరించారు. పలువురు వ్యక్తులు పాల్గొన్ని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం నవయువ యూత్ క్లబ్ ప్రతినిధులు చురుగ్గా పాల్గొన్ని. క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి నేత, ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్ నేత, మరియు సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించి ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ... మహిళలు చదువుకు ఆమడ దూరంలో ఉన్న రోజుల్లోనే ఎన్నో అవమానాలను భరించి వారికి అక్షర జ్ఞానాన్ని అందించిన మహనీయురాలు సావిత్రీబాయి అని కొనియాడారు. ఆమె చూపిన బాటలోనే నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని గుర్తుచేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వానికి ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. నేటి యువత ఆమెను స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. క్లబ్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్, సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ, మహిళా సాధికారతకు సావిత్రీబాయి వేసిన పునాదుల వల్లే నేడు స్త్రీలు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని కొనియాడారు. రాజేంద్రనగర్ ప్రాంతంలో సామాజిక చైతన్యం కోసం అనేక కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని వారు తెలిపారు. చదువు ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన ఆమె బాటలో నవయువ యూత్ క్లబ్ సామాజిక సేవలో ముందుంటుందని వారు స్పష్టం చేశారు.

# ప్రభుత్వ ప్రకటనల బిల్లుల జాప్యంతో ఇబ్బందులో చిన్న పత్రికలు : టీడబ్ల్యూజేఎఫ్ నేత మామిడి సోమయ్య

హైదరాబాద్(క్రైమ్ మిర్రర్): రాష్ట్రంలోని చిన్న, మధ్యతరహా పత్రికలను ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, ఈ ధోరణి సరైంది కాదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లుగా చిన్న, మధ్య తరహా పత్రికలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయని, చిన్న మధ్య తరహా పత్రికలకు, పీరియాడికల్స్ కు రాష్ట్ర ప్రభుత్వం సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ఇచ్చిన ప్రకటనలకు సంబంధించిన బిల్లుల బకాయిలను ఇంతవరకు చెల్లించకుండా జాప్యం చేస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు. ఒకవైపు అడ్వర్టైజ్మెంట్లు సక్రమంగా ఇవ్వకుండా, మరోవైపు ఇచ్చిన అడ్వర్టైజ్మెంట్లకు బిల్లులు ఇవ్వకుండా జర్నలిస్టులను, పత్రికల నిర్వహకులను ఇబ్బందులకు గురిచేస్తుందని, ప్రభుత్వ అణిచివేత ధోరణి వల్ల పత్రికల ప్రచురణకర్తలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని, పత్రికల ప్రకటనల కోసం బడ్జెట్ ఉన్నప్పటికీ పిరియాడికల్స్, చిన్న, మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వం అరకొర నిధులు కేటాయిస్తుందని, అయినప్పటికీ రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు కేవలం కొన్ని పెద్ద పత్రికలకు, యాడ్ ఏజెన్సీలకు మాత్రమే పెద్ద పీట వేసి సకాలంలో వాటికి బిల్లులు చెల్లిస్తూ, చిన్న మధ్య తరహా పత్రికలకు పెండింగ్ పెడుతున్నారని ఆరోపించారు. పైగా గత కొన్ని నెలలుగా పిరియాడికల్స్ కు ప్రభుత్వం ఇచ్చే ప్రకటలు పూర్తిగా నిలిపివేశారని, చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ కు ప్రభుత్వ నుండి రావాల్సిన అడ్వర్టైజ్మెంట్స్ బిల్లుల బకాయిలు వెంటనే చెల్లించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా రెగ్యులారిటీ ఉన్న చిన్న, మధ్య తరహా దిన పత్రికలు, పీరియాడికల్స్ ను ఎంపానల్మెంట్ చేయాలని, చిన్న పత్రికలకు పెద్ద పత్రికలతో సమానంగా ప్రభుత్వ ప్రకటనలు రెగ్యులర్ గా విడుదల చేయాలని, అడ్వర్టైజ్మెంట్స్ కు ఇవ్వాల్సిన బిల్లులను సకాలంలో విడుదల చేయాలని, చిన్న, మధ్య తరహా పత్రికల పెండింగ్ బిల్స్ విషయమై మామిడి సోమయ్య మంగళవారం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంకతో ఫోన్లో మాట్లాడి బిల్స్ రాక చాలా మంది పత్రికల నిర్వహకులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బిల్స్ చెల్లించాలని ఆయన కమీషనర్ ను కోరారు. పెండింగ్ బిల్స్ విడుదల చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిషనర్ చెప్పారని మామిడి సోమయ్య తెలిపారు.



# సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ డివిజన్‌లో స్త్రీల విద్యాభివృద్ధి, మహిళా హక్కుల కోసం కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, మహిళా విద్యకు మార్గం చూపిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. సమాజంలో ఉన్న అనేక అడ్డంకులను ఎదుర్కొంటూ మహిళలకు విద్య అందించడానికి ఆమె చేసిన కృషి అపారమని తెలిపారు. ఆమె చూపిన మార్గంలో నడుస్తూ మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పాల్గొని సావిత్రిబాయి పూలేకు నివాళులు అర్పించారు.

# ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తున్నాం

## బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బ్యాగరి విష్ణువర్ధన్



గండిపేట(క్రైం మిర్రర్): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోని వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారాలు చూపిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బ్యాగరి విష్ణువర్ధన్ అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా వట్టినాగులపల్లి ప్రజలు మంగళగడ్డ కాలనీలో ట్రాన్స్‌పార్మర్ లేక కరెంట్ కోతకు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీఆర్ఎస్‌నాయకుల దృష్టికి సమస్య తీసుకురావడంతో మంగళగడ్డ వాసులకు ట్రాన్స్‌పార్మర్ ఏర్పాటు చేయాలని అధికారులకు వినతిపత్రాలు సమర్పించామన్నారు. ఈ రోజు, రేపు అంటూ తిప్పిన అధికారుల తీవ్రపై నిరసన తెలపడంతో వారు స్పందించి కొత్త ట్రాన్స్‌పార్మర్ ఏర్పాటు చేశారన్నారు. ఇక నుంచి కరెంటుకి ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు సహకరించిన ఏఈ, లైన్‌మెన్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బక్కని సాయికుమార్, గిరి, లైన్‌మెన్ లగుపతి తదితరులున్నారు.



# సాగు,త్రాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలి

## ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

చౌటుప్పల్. మార్చి 10.క్రైమ్ మిర్రర్ : మునుగోడు నియోజకవర్గంతో పాటు నల్గొండ జిల్లాలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సాగు, త్రాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ ఏకం కావాలని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ అన్నారు.తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మంగళవారం ఇ ఎల్ వి భాస్కర్ తో కలిసి మునుగోడులో నెలకొన్న సాగునీటి,త్రాగు నీటి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఇ ఎల్ వి భాస్కర్ మాట్లాడుతూ... దశబ్దాలుగా పెండింగ్ లో ఉన్న డిండి ఎత్తిపోతల పథకం, కృష్ణారాంపల్లి, శివన్నగూడెం ప్రాజెక్టుల నిర్మాణం తక్షణమే పూర్తి చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వీటిపై అన్ని పార్టీల నాయకులు, ప్రజా సంఘాలతో కలిసి పోరాటానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.మునుగోడు ప్రాంతంలో భూగర్భ జలాలు ఫ్లోరైడ్ తో నిండి ఉన్నాయని, దీనివల్ల ప్రజలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి వనరులు లేక రైతులు పంటలు పండించలేక, పండించినా గిట్టుబాటు కాక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని వారు పేర్కొన్నారు. ఫ్లోరైడ్ నీటితో పండించే పంటలు ఆరోగ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి

## నార్సింగి మాజీ కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట(క్రైం మిర్రర్): కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించి సామాన్య ప్రజలకు అండగా నిలవాలని నార్సింగి మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం సెగ సామాన్యుడి ఇంటికి తాకుతుందన్నారు. ఇరాన్--ఇజ్రాయిల్--అమెరికా యుద్ధం మొదలైన తర్వాత చోటు చేసుకున్న పరిణామాలతో కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను పెంచిందన్నారు. ఈ క్రమంలో నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయన్నారు. వారం నుంచి పప్పులు, నిత్యావసర వస్తువులు, గ్యాస్, వంట నూనె ధరలు పెరుగుతున్నాయన్నారు. యుద్ధంతో ఇంకా పెరుగుతాయని చెప్తున్నారన్నారు. ఇంకా పెరిగితే సామాన్యులకు కష్టమే అన్నారు. నిత్యవసర ధరలు పెరగకుండా కేంద్ర ప్రభుత్వమే సబ్సిడీ భరించి పేదలకు పంపిణి చేయాలన్నారు.



# మహిళల చైతన్యం కోసం పోరాడిన మహిళల సావిత్రి భాయి

క్రైమ్ మిర్రర్, నాంపల్లి: నాంపల్లి మండల కేంద్రంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ ఆకుల పల్లి నరేష్ ఆధ్వర్యంలో మంగళ వారం సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగస్తులు గాదెపాక వేలాద్రి, రామచంద్రం పాల్గొని మాట్లాడుతూ భర్త జ్యోతి బాపూలే అండదండలతో తన జీవితాన్ని త్యాగం చేస్తూ మహిళల అభ్యున్నతి కోసం వ్యవస్థలో మహిళల చైతన్యం కోసం తాను ఎంతో పోరాడి వివక్షతను ఎదుర్కొంటూ వంటింటికే పరిమితమైన మహిళలకు చదువును అందించి ఎన్నో సేవలు అందించారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దలు గాదెపాక రమేష్, పల్లేటి శేఖర్, యువత ప్రశాంత్, జగన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సర్వీసెస్‌లో ఒకే ఇంటి ఇద్దరు సోదరుల జైత్రయాత్ర

## టౌన్‌షిప్‌కు గర్వకారణంగా వెలిమినేటి విక్రమ్ సింహారెడ్డి, విజయ్ రెడ్డి



గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ): యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ( యూపిఎస్ఈ) తాజాగా విడుదల చేసిన సివిల్ సర్వీసెస్ ఫలితాలలో మన టౌన్‌షిప్‌కు చెందిన ఇద్దరు సోదరులు అద్భుత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. వెలిమినేటి విక్రమ్ సింహారెడ్డి మరియు వెలిమినేటి విజయ్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, ఒకే కుటుంబం నుండి ఇద్దరు సివిల్స్ సాధించి రికార్డు సృష్టించారు. వారి కఠోర శ్రమ, అంకితభావం మరియు పట్టుదలే నేడు వారిని ఉన్నత శిఖరాలకు చేర్చాయని స్థానికులు కొనియాడారు. ఈ విజయం టౌన్‌షిప్ యువతకు గొప్ప స్ఫూర్తినిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ , మెరుగు జితేందర్, లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, తాజ్ భాయ్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. వారు సోదరుల విజయ యాత్రను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో పాలనారంగంలో ప్రజలకు విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

- యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- అదనపు కలెక్టర్ భాస్కరరావు



యాదాద్రి జిల్లా,మార్చి 10, క్రైమ్ మిర్రర్ : డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. మంగళవారం భువనగిరి మండలంలోని సింగన్నగూడెం లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ.. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఇంకా ఏఏ పనులు పెండింగ్ లో ఉన్నాయని , ప్రస్తుతం జరుగుతున్న పనులు ఏవి అవి ఏఏ దశలో ఉన్నాయని, మిగిలిన పనులు ఎప్పటి వరకు పూర్తి చేస్తారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు . ఇంకా మిగిలిన పనులు ప్రారంభించకపోవడానికి గల కారణాలు ఏమిటని అడిగి తెలుసుకున్నారు .త్వరగా అన్ని పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటికి సంబంధించిన పనులను త్వరగా పూర్తిచేసి ఉపయోగంలోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో హోసింగ్ ఏ.డి శ్రీరాములు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులు తమ హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## మిలియన్ మార్చ్ యాది సందర్భంగా చలో గన్ పార్క్ హైదరాబాద్ విజయవంతం

## ఖమ్మం నుండి బయలుదేరిన 100 మంది తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** ఖమ్మం : ఆంధ్ర పాలకులను గడగడ వనికించిన మిలియన్ మార్చ్ దినం యాది సందర్భంగా రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో 33 జిల్లాల నుండి తెలంగాణ ఉద్యమకారులు చలో హైదరాబాద్ లో భాగంగా గన్ పార్క్ దగ్గరకు బయలుదేరి వెళ్లారు . అక్కడ తెలంగాణ ఉద్యమకారులు అందరూ మరొకసారి సమావేశం అయ్యి అమరవీరులకు నివాళులర్పించారు . తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక ఏర్పాటు లో ఉద్యమకారులు అందరూ పొలిటికల్ జెఏసి ఆధ్వర్యంలో నభూతో న భవిష్యత్తు అనే దిశలో ప్రాణాలకు తెగించి, లాఠీ దెబ్బలు తిని ,జైలు పాలై సర్వశ్వ కోల్పోయారు . వివిధ రాజకీయ పార్టీలు , సంఘాలు తెలంగాణ నే ఏజెండాగా పనిచేస్తూ మద్దతు తెలుపుతూ సహకరించారు . ఆనాడు ఉద్యమంలో ఉమ్మడి జిల్లాల నుండి దాదాపు మిలియన్ ప్రజలు హాజరవడం అత్యంత ప్రధానమైనది . చరిత్రలో మిలియన్ మార్చ్ , సాగరహారం ఈ రెండు సంఘటనలు మహోన్నతమైనవి అని గుర్తు తెచ్చుకోవడం జరిగింది . మార్చి 15న జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో నిపుణు లతో ఒక కమిటీని ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారునికి ప్రశంసా పత్రాలు అందించి 6 గ్యారంటీల స్కీం లో ఉన్న ఆరో గ్యారంటీ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అయిన 250 గజాల ఇంటి స్థలం , ఇంటి నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు , 25,000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు . అలా జరగని పక్షంలో తెలంగాణ ఉద్యమకారులు ఎవరు ఏ పార్టీలో ఉన్నా , ఏ సంఘాలో ఉన్న అందరూ ఒక గూటి కిందకి వచ్చి తమ హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు . రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా సరే తమ హక్కులను సాధించుకోవడం జరుగుతుందని తెలిపారు . డా.కే.వి. కృష్ణారావు రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తెలంగాణ రాష్ట్రం , పసుపులేటి నాసరయ్య ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సీనియర్ తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్ , నెలవెల్లి వెంకటేశ్వరావు , భుక్య శ్రీనివాస్ నాయక్ , బి.వి. గ్లోరి , అమీన్ పాషా,గాలి రాము గౌడ్ , ఇనుప శ్రీను , ఉటుకురి అశీకాలు , సైదులు , వెంకట్ , లశీజపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఫోన్ వాడకం ద్వారా జరిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దుప్పల్లి గ్రామంలో మొబైల్ ఫోన్ ద్వారా జరిగేటువంటి అనర్థాలు మరియు ఉపయోగాలు ఏమిటి అని పిల్లలు గ్రామంలో ఉన్నటువంటి ప్రజలందరికీ తల్లిదండ్రులకు పిల్లలకు ఫోన్లు ఇవ్వడం ద్వారా పిల్లలు ఫోన్లు చూడడం ద్వారా ఎలాంటి సమస్యలు వస్తున్నాయని నాటిక రూపంలో తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నాటిక రచయిత దర్శకుడు నీలం నరేష్ స్కూల్ పిల్లలతో ప్రదర్శన చేయించడం జరిగింది. ఇలాంటి సమస్యలు వస్తున్నాయని "ఏది మార్పు"పై అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ నాటికలో నటించినటువంటి పిల్లలు జయేష్ పునీత్ చక్రవర్తి మోక్షిత్ గాయత్రి మణిదీప్ శ్రీ శాంతి శివ సాయి చినుకు ప్రజన్న మనశ్రీ రిత్విక్ హరిచంద్ర ప్రసాద్,గ్రామ పెద్దలు వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బండ్లగూడ జాగిర్ కాలనీల్లో సమస్యలు -- తక్షణ చర్యలు తీసుకోవాలి



**గండిపేట్ : (క్రైమ్ మిర్రర్):** జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో బిఆర్ఎస్ అధ్యక్షుడు రావులకొళ్ల నాగరాజ్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బండ్లగూడ జాగిర్‌లోని హిమగిరి నగర్, సాయిరాం నగర్, మాధవ్ నగర్ కాలనీలలో కాలనీ వాసులతో కలిసి పరిస్థితులను పరిశీలించారు. కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తికాకపోవడంతో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మధ్యలో వదిలేసిన డ్రైనేజీ నిర్మాణ పనుల కారణంగా డ్రైనేజీ నీరు ఉప్పొంగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆస్తి పన్నులు చెల్లిస్తున్నప్పటికీ నూతన రోడ్లు వేయకపోవడంతో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిందన్నారు. అలాగే గత ఐదు నెలల క్రితం రోడ్లను తవ్వి అలాగే వదిలేయడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. అయినప్పటికీ రోడ్డు నిర్మాణ పనులను అధికారులు ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను సరిచేసి, నూతన రోడ్ల నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని రావులకొళ్ల నాగరాజ్ డిమాండ్ చేశారు.

## 99రోజుల ప్రణాళికలో రోజువారి కార్యక్రమాలు కచ్చితంగా నిర్వహించాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా బడంగ్ పేట్ సర్కిల్-16 పరిధిలో గ్రూప్ వన్ ట్రైని ఆఫీసర్ సాయి శ్రీనివాస్ యాదవ్ అన్నీ డివిజన్లలో ఇప్పటి వరకు సేవలు అందని గృహాలను గుర్తించి అధికారులకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ సర్కిల్-16, జోనల్ కమీషనర్ చంద్రకల, డిప్యూటీ కమీషనర్ సరస్వతి పాల్గొన్నారు. అనంతరం జోనల్ కమీషనర్ అల్మాస్ గూడ లోని సౌభాగ్య నగర్ కాలనీలో పర్యటించి డ్రైనేజ్ సమస్యలను తెలుసుకొని త్వరలో సమస్యను పరిష్కరిస్తానని, అల్మాస్ గూడ లోని కోమటి కుంట చెరువు ప్రాంతంలో పర్యటించడం జరిగినది. అనంతరం కార్యలయంలో జోనల్ కమీషనర్ చంద్రకల సమీక్ష సమావేశం నిర్వహించి 99రోజుల ప్రణాళికలో భాగంగ రోజు వారి కార్యక్రమాలు కచ్చితంగా పాటించాలన ఎవరైన అధికారులు నీర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఆదేశించండం జరిగినది.



## ప్రతి కార్యకర్త బీజేపీ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని

## మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షులు సురెడ్డి వినయ్‌రెడ్డి



**గండిపేట(క్రైం మిర్రర్):** భారతీయ జనతా పార్టీ ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షులు సురెడ్డి వినయ్‌రెడ్డి పిలుపునిచ్చారు. కాటేదాన్‌లో జరగనున్న డివిజన్ కార్యవర్గ సమావేశం నిర్వహణకు సంబంధించిన ప్రిపరేషన్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. రాబోయే డివిజన్ కార్యవర్గ సమావేశాన్ని విజయంతంగా నిర్వహించేందుకు ఈ సమావేశంలో విస్తతంగా చర్చలు జరిపామన్నారు. ఈ కార్యవర్గ సమావేశానికి ఇన్‌చార్జీగా జోగు రవికుమార్ బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమం, నిర్వహణ, నాయకులు, కార్యకర్తల సమన్వయం, సమావేశం నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు, కార్యాచరణ ప్రణాళిక వంటి విషయాలపై నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. డివిజన్ స్థాయిలో పార్టీ బలోపేతం, బూత్‌స్థాయి వరకు పార్టీ కార్యక్రమాలను విస్తరించడం, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం, అలాగే రాబోయే కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ నాయకులు అడికే రాజు, బల్ల శ్రీనివాస్‌యాదవ్, అడికే మహేందర్, వల్లూరి శ్రీనివాస్, గుడూరి అంజయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మణికొండ జలమండలి మేనేజర్‌ను కలిసి సన్మానించిన నాయకులు

### మంచినీటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లిన నాయకులు

**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ డివిజన్ జలమండలి నూతన మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన మజీద్‌ను నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పలు సమస్యలను వివరించారు. డివిజన్‌లలో ఉన్న నీటి సమస్యల గురించి చర్చించారు. ఒకటేసారి ఐదు సంవత్సరాల నీటి బిల్లు వేయడం వల్ల కట్టడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిని పూర్తిగా మాఫీ చేయాలని కోరారు. అలాగే గ్రామ కంటాలకు వాటర్ ప్రాబ్లం రాకుండా చూడాలన్నారు. క్యాన్ నెంబర్స్ కూడా అందరికీ ఇవ్వవలసిందిగా కోరారు. అలాగే జీహెచ్ఎంసీ డివిజన్‌లో 20 వేల లీటర్ల వరకు ఉచిత నీటిని ఇస్తున్నారు అదే విధంగా మణికొండ డివిజన్‌లో కూడా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డి, బీజేపీ అధ్యక్షులు రవికాంత్‌రెడ్డి, జొన్నాడ సిద్దప్ప, చిలుకూరి బీరప్ప, జి.వినోద్, శివరాంరెడ్డి, రాజేష్, రవి, సాగర్, రమణ, మధు, రాజేష్, బి.శివకుమార్, ఏ.రాములు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి



**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 10:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ కాలనీలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో 11వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి ఆలయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్ కూడా ఆలయానికి విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆదర్శ్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ నరసింహారెడ్డి, చైర్మన్ విక్రమ్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, వెంకటస్వామి, రాజేశం, కృష్ణమూర్తి, వి.ఆర్.ఎల్.ఎన్ మూర్తి, అశోక్ సింగ్, శ్రీలతతో పాటు కమిటీ సభ్యులు, భక్తులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎంఎస్ఎఫ్ కుల్కచర్ల మండల కన్వీనర్ గా పి అఖిల్ మాదిగ నియామకం

### నియామక పత్రం అందించిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కే మల్లికార్జున్ మాదిగ

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులుగా బండవెల్లికిచర్ల గ్రామానికి చెందిన పీరంపల్లి అఖిల్ మాదిగను ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొడిగంటి మల్లికార్జున మాదిగ మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మండల సమావేశం నియామక పత్రాన్ని అందించారు. ఈ సమావేశంలో ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పి.శివాజీ రావణ్ మాదిగ మాట్లాడుతూ మాదిగ విద్యార్థు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని, బాబా సాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని, విద్యార్థి దశ నుంచే ఉన్నతమైన చదువులు చదువుకుంటూ, ఉద్యమంలో ఉధృతంగా పాల్గొనాలని వారు తెలిపారు,మాదిగ విద్యార్థులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ నాయకత్వంలో ఉద్యంలో భాగస్వామ్యం కావాలని మాదిగ జాతి హక్కులకోసం పీడిత ప్రజలు హక్కులకోసం విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ మాదిగ జాతి ఉద్యమంలో విద్యార్థులు చురుకైన పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండలం ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు వై,రాములు మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి నల్లమల.మోగులయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జెట్టిగళ్ళ వెంకటయ్య మాదిగ, బన్నీ మాదిగ, నవీన్ మాదిగ, శ్రీను మాదిగ, తదితరులు పాల్గొన్నారు...

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 11-3-2026


# మైలార్దేవ్‌పల్లి చౌరస్తాలో రోడ్డు మరమ్మత్తులు

**లక్ష్మిగూడ నుంచి వచ్చే వాహనాలకు దారి మళ్లింపు.. రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్. రాజు**



గండిపేట్ : (క్రైమ్ మిర్రర్ ): మైలార్దేవ్‌పల్లి చౌరస్తాలో రోడ్డు మరమ్మత్తుల పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్‌లో మార్పులు చేసినట్లు రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్. రాజు తెలిపారు. లక్ష్మిగూడ వైపు నుంచి వచ్చే వాహనాలు దుర్గా కన్వెన్షన్ ముందు ఉన్న ఎడమ వైపు రహదారి ద్వారా దుర్గా నగర్ చౌరస్తాకు చేరుకోవాలని సూచించారు. మైలార్దేవ్‌పల్లి చౌరస్తా నుంచి దుర్గా నగర్ చౌరస్తా వరకు సింగిల్ వేలో మాత్రమే వాహనాలు అనుమతిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో ట్రాఫిక్ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున వాహనదారులు నెమ్మదిగా, జాగ్రత్తగా ప్రయాణించాలని కోరారు. లక్ష్మిగూడ వైపు నుంచి మైలార్దేవ్‌పల్లి చౌరస్తాకు వచ్చే వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ రాంగ్ రూట్‌లో ప్రయాణించవద్దని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సి. హెచ్. రాజు సూచించారు. మైలార్దేవ్‌పల్లి చౌరస్తాలో రోడ్డు మరమ్మత్తుల పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్‌లో మార్పులు చేసినట్లు అధికారులు తెలిపారు. లక్ష్మిగూడ వైపు నుంచి వచ్చే వాహనాలు దుర్గా కన్వెన్షన్ ముందు ఉన్న ఎడమ వైపు రహదారి ద్వారా దుర్గా నగర్ చౌరస్తాకు చేరుకోవాలని సూచించారు. మైలార్దేవ్‌పల్లి చౌరస్తా నుంచి దుర్గా నగర్ చౌరస్తా వరకు సింగిల్ వేలో మాత్రమే వాహనాలు అనుమతిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో ట్రాఫిక్ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున వాహనదారులు నెమ్మదిగా, జాగ్రత్తగా ప్రయాణించాలని కోరారు. లక్ష్మిగూడ వైపు నుంచి మైలార్దేవ్‌పల్లి చౌరస్తాకు వచ్చే వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ రాంగ్ రూట్‌లో ప్రయాణించవద్దని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సి. హెచ్. రాజు సూచించారు.

# ట్రస్ట్ ప్రతినిధులకు విరాళం అందజేస్న్తున్న సంకూరి జయ ప్రకాష్ నేత

**శ్రీకొండా లక్ష్మణ్ 25 అడుగుల కాంశ్య విగ్రహానికి ఏర్పాటు సంకూరి జయ ప్రకాష్ చేయుత**

**- బాపూజీ ట్రస్ట్ కు రూ. రూ.1,01,116ల ఆర్థిక సహకారం అందించిన పద్మశాలి నేత**



గండిపేట్ :. ( క్రైమ్ మిర్రర్ ): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవిని తృణప్రాయంగా రాజీనామ చేసిన గొప్ప ఉద్యమకారుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఇందిరాగాంధీ కో- ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు సంకూరి జయ ప్రకాష్ అన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా పోరాట పటిమ పది కాలాల పాటు చాటే విధంగా ఆ మహానేత 25 అడుగుల కాంశ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఎల్.బి.నగర్ పద్మశాలి వెల్ఫేర్ ట్రస్టు ఆధ్వర్యంలో కొత్త పేట చౌరస్తాలో తెలంగాణ జాతిపితగా బడుగు, బలహీనవర్గాలు భావించే శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు తనవంతుగా సంకూరి జయ ప్రకాష్ శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఫౌండేషన్ కు మంగళవారం రూ.1,01,116లు అందజేశారు. ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూఎల్.బి.నగర్ పద్మశాలి వెల్ఫేర్ ట్రస్టు చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. నారాయణగూడలోని రాజమోహాళ్ళ పద్మశాలి హస్టల్ స్థాపనతో స్వతంత్ర పోరాట సమయంలోనే ఎందరో చదువుకునేలా సౌకర్యాలు కల్పించిన ఘనత బాపూజీకే దక్కుతుందన్నారు. నేటికి నారాయణగూడ పద్మశాలి హస్టల్ భవనం వద్ద ఉండి చదువుకున్న ఆ నాటి బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు దేశ, రాష్ట్ర రాజకీయాలో, ఉన్నత ఉద్యోగాల్లో రాణించి ఆదర్శంగా నిలుస్తున్న విషయాన్ని సంకూరి జయ ప్రకాష్ గుర్త చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పున్న గణేష్, ప్రధానకార్యదర్శ గడ్డం లక్ష్మీనారాయణ, కోశాధికారి జెల్ల జగన్నాథం, వైస్ చైర్మన్ లు కౌకుంట్ల రవితేజ, గుర్రం శ్రవణ్, గుర్రం విశ్వేశ్వర్, పడాల రవీందర్, తలాటి రమేష్, జెల్ల సూర్యకాంత్, కార్యదర్శులు చెరుపల్లి ప్రభాకర్, సంగెపు రమేష్, దోర్నాల చంద్రమౌళి, చిటుపోలు శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శులు కర్నాటి విజయ్, కస్తూరి శ్రీనివాస్, పొట్టబత్తిని నగేష్, మాకం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలో ఏసీబీ రైడ్స్

**18 వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ కమ్యూనిటీ ఆర్గనైజర్ మురళి**

**రెండు లక్షల రూపాయలు సంఘానికి ఇప్పిస్తే 10% ఇవ్వాలని డిమాండ్**

**ఏసీబీ కార్యాలయం ఆశ్రయించి సమాచారం ఇచ్చిన మహిళలు**

**కూకట్ పల్లి, మార్చి 10 (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలోని మూసాపేట్ సర్కిల్ లో కమ్యూనిటీ ఆర్గనైజర్ పనిచేస్తున్న మురళి అనే ఉద్యోగి మహిళా దగ్గర్నుండి 18 వేల రూపాయల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడని రంగారెడ్డి రేంజ్ ఎసిబి డిఎస్పి ఆనంద్ తెలిపారు. కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలోని మూసాపేట్ సర్కిల్ మూసాపేట్ డివిజన్లలో సీఈఓ గా పనిచేస్తున్న మురళి డ్వాక్రా మహిళ గ్రూప్ సంఘాలను ఆర్గనైజింగ్ నిర్వహిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి మహిళలకు వచ్చే సంక్షేమ నిధులు డ్వాక్రా నిధులు సంఘ సభ్యులకు పంపిణీ చేసే క్రమంలో మహిళా సంఘానికి రెండు లక్షల రూపాయలు ఇప్పిస్తే 10% లంచం కావాలని చెప్పడంతో రెండు లక్షలు ఇప్పిస్తే ఫైనల్ గా 18,000 ఇవ్వాలని డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించారని తెలిపారు. అందులో భాగంగానే మూసాపేట్ సర్కిల్ కార్యాలయంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ మురళి పై రైడ్ చేసి మురళి వద్ద నుండి 18 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నామని గత కొంతకాలంగా కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలో, కుత్బుల్లాపూర్ లో విధులు నిర్వహించిన మురళి అక్రమంగా ఎంత సంపాదించాడో వివరాలు సేకరించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఏసీబీ డిఎస్పి ఆనంద్ తెలిపారు.

# నల్లగొండలో దివ్యాంగుల పెన్షన్ రోదన...

# సదరం సాక్షిగా..వికలాంగులకు అగ్నిపరీక్ష


**కలెక్టర్ గారు స్పందించండి.. మా పింఛన్ బకాయిలు చెల్లించండి!**

**అధికారుల నిర్లక్ష్యానికి బలైపోతున్న బతుకులు..!**

**సర్టిఫికేట్ కోసం సవాలక్ష తిప్పలు.. పెన్షన్ కోసం ప్రదక్షిణలు!**

**సదరం రెన్యూవల్ అయినా అందని పెన్షన్..**

**అధికారుల నిర్లక్ష్యంపై వెల్లువెత్తుతున్న ఆగ్రహం..**




**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** నల్లగొండ జిల్లా వ్యాప్తంగా దివ్యాంగుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఒకవైపు శారీరక వైకల్యంతో పోరాడుతూ, మరోవైపు జీవనోపాధి కోసం ప్రభుత్వం ఇచ్చే, స్వల్ప పింఛన్‌పై ఆధారపడిన వేలాది మంది వికలాంగులు, నేడు కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. గడువు పూర్తి అయిన సదరం సర్టిఫికెట్లు, తిరిగి రెన్యూవల్ పూర్తయినా, పెన్షన్లు పునరుద్ధరించడంలో జిల్లా యంత్రాంగం చూపుతున్న, జాప్యంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**సదరం సర్టిఫికేట్..ఒక అగ్ని పరీక్ష**

వికలాంగులకు గతంలో ఉన్న సదరం సర్టిఫికేట్ గడువు ముగియడంతో, చాలా వారి పెన్షన్లు నిలిచిపోయాయి. అయితే, కొత్తగా స్లాట్ బుక్ చేసుకోవడం దగ్గరి నుండి, ఆస్పత్రుల చుట్టూ తిరిగి పరీక్షలు చేయించుకుని, సర్టిఫికేట్ పొందే వరకు ఆ బాధితులు పడ్డ నానా తిప్పలు అన్నీ ఇన్నీ కావు. ఎన్నో వ్యయప్రయాసల తరువాత, కొత్త సర్టిఫికెట్లు పొందినప్పటికీ, అసలు సమస్య పెన్షన్ పునరుద్ధరణ దగ్గరే ఆగిపోతుంది.

**పంచాయతీ నుండి కలెక్టరేట్ వరకు.. అంగుళం కదలని దరఖాస్తులు**

సర్టిఫికెట్లు వచ్చిన వెంటనే పెన్షన్ వస్తుందని, ఆశించిన వికలాంగులకు నిరాశే ఎదురవుతోంది. క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శి నుండి మొదలుకొని, జిల్లా ఉన్నతాధికారుల వరకు దరఖాస్తులు సమర్పించినా ఫలితం శూన్యమని రోదిస్తున్నారు. ప్రజావాణిలో దివ్యాంగులు తమ గోడును తరచూ వెళ్లబోసుకుంటున్నారు. కానీ ఆ దరఖాస్తులు బుట్టదాఖలు అవుతున్నాయే తప్ప, పెన్షన్ ఖాతాల్లోకి మాత్రం డబ్బులు చేరడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిజానికి మా దరఖాస్తులు జిల్లాలకు చేరుతున్నాయా? లేక బస్తాల్లో కట్టి మూలన పడేశారా?" అని బాధితులు అధికారులను సూటిగా ప్రశ్నిస్తున్నారు. ?సామాజిక భద్రత కల్పించాల్సిన ప్రభుత్వం, అత్యంత వెనుకబడిన వర్గమైన వికలాంగులను, ఇలా ఇబ్బంది పెట్టడం సరికాదని జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారు. నెలనెలా అందాల్సిన పెన్షన్ ఆగిపోవడంతో మందులకు, నిత్యావసరాలకు కూడా, డబ్బులు లేక వారు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. ఇది అధికారుల నిర్లక్ష్యమా లేక సాంకేతిక లోపమా అన్నది పక్కన పెడితే, బాధితులకు మాత్రం న్యాయం జరగడం లేదనే చెప్పుకోవాలి.

**నల్లగొండ జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలి..**

నల్లగొండ జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని, పెండింగ్‌లో ఉన్న రెన్యూవల్ దరఖాస్తులను, తక్షణమే పరిష్కరించాలని బాధితులు వేడుకుంటున్నారు. పెన్షన్లు నిలిచిపోయిన కాలానికి సంబంధించిన బకాయిలతో సహా చెల్లించి, తమను ఆదుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. వికలాంగుల పట్ల మానవతా దృక్పథంతో తిరిగి పెన్షన్ మంజూరు చెయ్యాలని కోరుతున్నారు.




## మైలార్‌దేవ్‌పల్లిలో సావిత్రిబాయిపూలేకు నివాళి

**గండిపేట(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లిలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బొమ్మ రాజు నర్సింహ్మా, పెండ్యాల నర్సింగ్‌రావు, పవన్‌యాదవ్, స్వామి, రవి, సాయిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి ఆహ్వాన పత్రిక ఎమ్మెల్యేకు అందించిన నాయకులు



క్రైమ్ మిర్ర కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో మార్చి 12 బుధవారం విజయ్ చంద్ర ఫంక్షన్ హాల్ లో జరిగే కాంగ్రెస్ పార్టీ పరిగి బ్లాక్ టు అధ్యక్షులు కర్రే భరత్ కుమార్ అన్న కుమారుడు కోర్దుటి. భాను ప్రకాష్ వివాహానికి రావాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమ్మోహన్ రెడ్డికి హైదరాబాదులోని తన నివాసంలో కుల్కచర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ కనకమగులయ్యతో కలిసి పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దొమ్మబాబు, దొమ్మ వెంకట్, మేకుల భీంసేన్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెరల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదు

**జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్**

**ప్రగతి నగర్ నుండి బాచుపల్లి పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీ**

**నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**కుత్బుల్లాపూర్, మార్చి 10 (క్రైమ్ మిర్రర్):** కులం పేరుతో వడ్డెరలను దూషించడం




అత్యంత హేయమైన చర్య అని, ఇటువంటి కుల అహంకారపూరిత విమర్శలను ఏమాత్రం సహించేది లేదని జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు పీట్ల శ్రీధర్ స్పష్టం చేశారు. ప్రగతి నగర్‌కు చెందిన వడ్డెర కులస్తుడు ఉప్పు జస్వంత్‌ను రాములు నాయక్ అనే వ్యక్తి ఇష్టానుసారంగా బూతులు తిడుతూ, కులం పేరుతో కించపరచడంపై వడ్డెర సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనను నిరసిస్తూ మంగళవారం ప్రగతి నగర్ నుండి వందలాది మంది వడ్డెర కులస్తులు, సంఘం నాయకులు భారీ ర్యాలీగా బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలివెళ్లారు. కుల వివక్షకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్ళిన అనంతరం, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఐ సతీష్‌కు ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా పీట్ల శ్రీధర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా వడ్డెర కులస్తులకు ఎక్కడ అన్యాయం జరిగినా, వారు ఏ మూలన ఇబ్బందుల్లో ఉన్నా జాతీయ వడ్డెర సంఘం ముందుండి అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కష్టపడి జీవించే వడ్డెర బిడ్డల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తే సహించే ప్రసక్తే లేదని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవంతో బతికే హక్కు ఉందని, ఒకరిని తక్కువ చేసి మాట్లాడటం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. ప్రగతి నగర్ వాసి ఉప్పు జస్వంత్‌ను దూషించిన నిందితుడిని తక్షణమే అరెస్ట్ చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు శివకుమార్, పీట్ల మల్లేష్, ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు, జాతీయ వడ్డెర సంఘం యువజన అధ్యక్షులు భరత్, జాతీయ కార్యదర్శి పల్లె కృష్ణ, కుత్బుల్లాపూర్ వడ్డెర సంఘం నాయకులు లింగస్వామి, రాష్ట్ర కార్యదర్శి జెరుపటి రాజు, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బోదాస్ రవి, జాతీయ నాయకులు తన్నీరు వెంకట్రావు, షణ్ముఖ రాజు, దండుగుల స్వామి, స్థానిక వడ్డెర సంఘం నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు




# చెరువులను కాపాడితేనే నగరానికి భవిష్యత్తు ఉంటుంది



### పర్యావరణ పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### ఆక్రమణలు తొలగించి, కాలుష్యం నివారించి మూసీ నదిని పునరుద్ధరించుకోవలసిన అవసరం ఉంది

### పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, మార్చి 10 (క్రైమ్ మిర్రర్) :** హైడ్రా పునరుద్ధరించిన నల్లచెరువు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి కూకట్ పల్లి నియోజకవర్గ స్థానిక సమస్యలపై పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కూకట్‌పల్లి హైదరాబాద్‌లోని అత్యంత శక్తివంతమైన నియోజకవర్గాలలో ఒకటి, విద్యార్థులు, ఉద్యోగుల జనాభా ఎక్కువగా ఉన్న ప్రధాన విద్యా కేంద్రం, నివాస కేంద్రంగా విస్తృతంగా ప్రసిద్ధి చెందిందని. అదనంగా, వేలాది మంది ప్రయాణికులు కూకట్‌పల్లి నుండి ఐటీ కారిడార్‌కు, ముఖ్యంగా హైటెక్ సిటీకి ప్రతిరోజూ ప్రయాణిస్తారు. ఇది మెరుగైన పౌర మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ అవసరమయ్యే ముఖ్యమైన పట్టణ జోన్‌గా మారుతుంది అన్నారు. కూకట్‌పల్లిలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత నివసిస్తున్నారు. అథ్లెటిక్స్, క్రికెట్, వాలీబాల్, త్రోబాల్, ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టులు, ఫిట్‌నెస్ మౌలిక సదుపాయాలతో కూడిన చక్కటి సముచిత క్రీడా సముదాయాన్నిఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తుందన్నారు. భారీ వర్షాలు, వర్షాకాలంలో కూకట్‌పల్లి, బాలానగర్ ప్రాంతాలలోని అనేక నాలాలు పొంగిపొర్లుతాయి, ఇది సమీప నివాసితులకు తీవ్రమైన ఇబ్బందులు సృష్టిస్తుందని వరదల ప్రమాదాలను కలిగిస్తుందన్నారు. కంచె, చెత్త నివారణ వ్యవస్థలతో పాటు శాశ్వత రసీసీ రిటైనింగ్ గోడల నిర్మాణం వ్యర్థాలను డంపింగ్ చేయకుండా నిరోధించడానికి, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి, చుట్టుపక్కల ప్రాంతాలను రక్షించడానికి సహాయపడుతుంది అన్నారు. హుస్సేన్ సాగర్ కు దారితీసే దిగువ కనెక్టివిటీ వరకు నాలా డ్రైనేజీ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయాలని, సరిగ్గా అభివృద్ధి చేయాలని, ఇది భారీ వర్షాలు, వర్షాకాలంలో సజావుగా నీటి ప్రవాహాన్ని సమర్థవంతమైన విపత్తు నిర్వహణను నిర్ధారిస్తుంది అన్నారు. కూకట్‌పల్లి, హైటెక్ సిటీ మధ్య ప్రయాణించే రోజువారీ ప్రయాణికులు తీవ్రమైన ట్రాఫిక్ రద్దీని ఎదుర్కొంటున్నారు. సిగ్నల్ రహిత కారిడార్‌లను అభివృద్ధి చేయడం, రోడ్డు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, ప్రధాన జంక్షన్‌లను మెరుగుపరచడం, ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థలను విస్తరించడం వలన ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. వేలాది మంది ఉద్యోగులు, ప్రయాణికులకు కనెక్టివిటీ మెరుగుపడుతుంది అన్నారు. పర్యావరణ స్థిరత్వాన్నిపెంపొందించడానికి, ప్రజా శ్రేయస్సును మెరుగుపరచడానికి, పట్టణ గ్రీన్ పార్కులు, ఎకో పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, సరస్సుల చుట్టూ వినోద ప్రదేశాలు, కూకట్‌పల్లిలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను అభివృద్ధి చేయడం వలన నివాసితులకు, ముఖ్యంగా మహిళలు, పిల్లలు, యువత, సీనియర్ సిటిజన్లకు చాలా ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ విషయంలో గతంలో ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ కేటాయించి, ఆ తర్వాత ఆ డిపార్ట్‌మెంట్ స్వాధీనం చేసుకున్న ఉడాసిన్ ముట్‌కు చెందిన భూమిని స్థానిక సమాజ ప్రయోజనం కోసం ఒక పెద్ద పబ్లిక్ ఎకో పార్క్, వినోద గ్రీన్ స్పేస్ అభివృద్ధి కోసం పరిగణించాలని అన్నారు. కూకట్‌పల్లిలో పెద్ద సంఖ్యలో విద్యార్థుల జనాభాను పరిగణనలోకి తీసుకుని, ఆధునిక సాంకేతికతలు, ఉపాధి ఆధారిత శిక్షణ, వ్యవస్థాపకతపై దృష్టి సారించే ప్రభుత్వ మద్దతుతో కూడిన నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం యువతకు సాధికారత కల్పిస్తుంది, ఉద్యోగ అవకాశాలను పెంచుతుంది అన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో కూకట్‌పల్లి ఎల్లప్పుడూ ముఖ్యమైన పాత్ర పోషించింది. మీ దార్శనిక నాయకత్వంతో ఈ కార్యక్రమాలు మౌలిక సదుపాయాలను గణనీయంగా బలోపేతం చేస్తాయి, ప్రజా సమస్యలను పరిష్కరిస్తాయి. కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయి అన్నారు. అదే విధంగా నల్లచెరువు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసి సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సీనియర్ నాయకులకు, డివిజన్ అధ్యక్షులకు, మహిళా అధ్యక్షురాళ్లకు, కార్యకర్తలకు, మహిళా సోదరిమనులకు పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.



## ఘనంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం

### పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నాయినేని శ్రీలత, చంద్రకాంత్ రావు

**కూకట్ పల్లి, మార్చి 10 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి లో గల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి జాతర మహోత్సవం గొల్ల కురుమ సంఘం వారి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు నాయినేని శ్రీలత,-చంద్రకాంత్ రావు గొల్ల కురుమ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు పాల్గొన్నీ స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. భక్తులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకుల ఆశీర్వచనాలతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ సంఘం అధ్యక్షులు రాజులూ యాదవ్, జనరల్ సెక్రటరీ మహేందర్ యాదవ్, కోశాధికారి శేఖర్ యాదవ్, జగదీష్, గండి మల్లేష్ యాదవ్, చైతన్య యాదవ్, గోపి కృష్ణ, సంతోష్ యాదవ్, హుడిగి మహేష్, స్వరూప మల్లమ్మ, లలిత భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, మార్చి 10 (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి నియోజకవర్గంలోని నల్ల చెరువు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పలు అభివృద్ధి పనులపై ముచ్చటించారు.

## పాపిరెడ్డి నగర్ లో కులసంఘం పేరుతో రోడ్డు ను కబ్జా చేసి అక్రమ నిర్మాణం

### అడ్డుకోవాలంటూ డీసీ కి వెల్ఫేర్ సభ్యుల ఫిర్యాదు

**కూకట్ పల్లి, మార్చి 10 (క్రైమ్ మిర్రర్) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, కూకట్ పల్లి మండల్, ఆల్విన్ కాలనీ సర్కిల్, వెంకటేశ్వర నగర్ డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ రోడ్ నెం.5, బ్లాక్. సిలో రోడ్డు ను యథేచ్ఛగా కబ్జా చేస్తూ కులసంఘం పేరుతో భవనాన్ని నిర్మించడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఆ భవనం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారడం తో బస్తి వాసులు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. గతంలో అధికారులకు వినతులు అందించడంతో నిర్మాణం పనులు నిలిచిపోయాయి. ఇటీవల భవన నిర్మాణం పూర్తి చేసుకుని మళ్ళీ మందుబాబులకు అడ్డాగా మారడంతో విషయం తెలుసుకున్న చంద్రారెడ్డి మంగళవారం బస్తి నేతలు, కాలనీ వాసులతో పెద్ద ఎత్తున ఉప..కమిషనర్ చాముండేశ్వరిని కలిసి వినతి పత్రాన్ని అందిస్తూ అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేసి బస్తి ప్రజలకు రోడ్డు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బస్తి అధ్యక్షుడు చంద్రారెడ్డి తో పాటుగా నేతలు భగవంత రెడ్డి , కె. వెంకటేష్, ఏ.ప్రభాకర్, పి.శంకర్ రెడ్డి, డి.తిరుపతి రెడ్డి, ఏం.కనకా రెడ్డి, జి.శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మన ఆలోచన సాధన సమితి (మాస్)

### వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న గౌడ్

**నాగోల్, మార్చి 10(క్రైమ్ మిర్రర్ ):** మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సావిత్రి భాయ్ పూలే వర్ధంతి, మాస్ ప్రధాన కార్యాలయం నాగోల్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న గౌడ్ హాజరయ్యారు. సభకు కోరంగి దుర్గ రాణి రజక అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ముద్దగౌని లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ మహిళలు సమాజ అభివృద్ధికి ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. విద్య, ఉపాధి, రాజకీయ రంగాలలో మహిళలు ముందుకు రావడం ఎంతో అవసరమని ఆమె అన్నారు. ముఖ్యంగా బీసీ మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని సమాజంలో ముందంజలో నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలు తమ హక్కులు తెలుసుకొని సమాజంలో గౌరవంగా జీవించేందుకు ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. మాస్ వ్యవస్థాపక




అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల సాధికారతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. కుటుంబం నుండి సమాజం వరకు ప్రతి రంగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళల గౌరవం, భద్రత అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళల సేవలను గుర్తిస్తూ వారిని సన్మానించారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి మహిళల హక్కులు, సాధికారతపై అవగాహన కల్పించేలా జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గడ్డం నర్సింహా గౌడ్, పూస నర్సింహా బెస్త, క్యాతురి విద్యాసాగర్, కటకం సుప్రియ, గడ్డం చంద్రకళ, గౌటి రమ గంగపుత్ర, పాతకోటి ఉమా, గునిగంటి లలిత, పన్యాల మమత, రమ ముదిరాజ్, రేణుక, పోచం సుజాత, అరుణ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. అలాగే మాస్ రాష్ట్ర నాయకులు గునిగంటి చంద్రశేఖర్ గౌడ్, పెద్దవురా బ్రహ్మయ్య, పెండం లక్ష్మణ్, కొంపోజు నరహరి చారీ, భరద్వారాజ్, సత్యం రజక, తదితరులు పాలుగోన్నారు.

# నర్సాపూర్‌లో సీబీఎస్ఈ పేరుతో దందా... అధికారులు మౌనం ఎందుకు?

అనుమతి లేకుండానే అడ్మిషన్లు... శ్రీ వత్సల్ గురుకుల పాఠశాల పై చర్యలు ఎక్కడ?

సీబీఎస్ఈ పేరుతో తల్లిదండ్రులకు మోసం...

అధికారుల నిర్లక్ష్యంపై ఎస్ఎఫ్ఐ ఆగ్రహం

విద్యార్థుల భవిష్యత్తుతో జూదం... నర్సాపూర్‌లో స్కూల్ దందా

సీబీఎస్ఈ పేరు చెప్పి అడ్మిషన్లు... విద్యాశాఖ ఎందుకు మౌనం?

అక్రమ అడ్మిషన్ల దందా... నర్సాపూర్‌లో ఎస్ఎఫ్ఐ ఫిర్యాదు

సీబీఎస్ఈ అనుమతి లేకుండానే ప్రచారం... స్కూల్ యాజమాన్యంపై ఆరోపణలు

చర్యలు తీసుకోవాలంటూ ఎస్ఎఫ్ఐ ఫిర్యాదు

**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మార్చి 10:** నర్సాపూర్ పట్టణంలో సీబీఎస్ఈ పేరుతో అక్రమంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ ఎస్ఎఫ్ఐ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని శ్రీ వత్సల్ గురుకుల పాఠశాల యాజమాన్యం సీబీఎస్ఈ అనుమతి లేకుండానే సీబీఎస్ఈ సిలబస్ పేరుతో అడ్మిషన్లు చేపడుతూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టి ఈ దందా కొనసాగుతుండగా విద్యాశాఖ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ మండిపడ్డారు. సీబీఎస్ఈ అనుమతి లేకుండానే ఆ పేరుతో ప్రచారం చేయడం విద్యార్థుల భవిష్యత్తుతో బహిరంగంగా జూదం ఆడటమేనని ఆయన విమర్శించారు.

ఈ వ్యవహారంపై వెంటనే విచారణ చేపట్టి సంబంధిత పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం నర్సాపూర్‌లోని ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ రూపకు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గణేష్, నర్సాపూర్ మండల కార్యదర్శి సంధ్య, సభ్యులు సంరీన్ తదితరులు పాల్గొన్నారు.





Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.